మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?

M.V.S.G.TILAK
M.Sc B.Ed
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp :9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి



# మనం
జనంకోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు

02 మంగళవారం ఫిబ్రవరి 2026 పేజిలు:8


# మజ్జి కృష్ణ వర్ధన్ పై పి.డి.యాక్ట్

**చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా ఎస్పీ**

**ఐదు సంవత్సరాల్లో 9 కేసుల్లో నిందితుడిగా అరెస్టు**

**నిర్బంధించాలని ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టరు**

**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్.**



**విజయనగరం మనం ఉత్తరాంధ్ర రీజినల్ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1 :** చట్టాన్ని తరుచూ ఉల్లంఘిస్తూ, ప్రజాశాంతికి భంగం కలిగిస్తూ, సమాజానికి ప్రమాదకరంగా మారుతూ, భౌతిక దాడులకు పాల్పడుతూ, పలు కేసుల్లో నిందితుడిగా అరెస్టయిన విజయనగరం పట్టణం వుడా కాలనీ, ఫేస్-3కు చెందిన మజ్జి కృష్ణ వర్ధన్ అలియాస్ చెర్రీ (22 సం.లు) అనే వ్యక్తిపై పి.డి. యాక్ట్ ప్రయోగించి, ముందస్తు నేర నియంత్రణ చర్యల్లో భాగంగా అతడిని నిర్బందించి, విశాఖపట్నం కేంద్ర కారా గారానికి తరలించామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.విజయనగరం పట్టణం వుడా కాలనీ, ఫేస్-3లో నివాసం ఉంటున్న నిందితుడు మజ్జి కృష్ణ వర్ధన్ అలియాస్ చెర్రీ అనే వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడి, ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తూ, ఇతరులకు హాని కలిగించే విధంగా చిన్న చిన్న విషయాలకే గొడవలు పడుతూ, భౌతిక దాడులకు పాల్పడుతూ, గంజాయి కేసులో పట్టుబడి గత ఐదు సంవత్సరాల్లో విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషనులో 8 కేసుల్లోను, మహిళా పోలీసు స్టేషనులో 1 కేసులోను (మొత్తం 9కేసులు) నిందితుడిగా అరెస్టు అయ్యాడన్నారు. మజ్జి కృష్ణ వర్ధన్ అలియాస్ చెర్రీ ప్రవర్తన సమాజానికి హానికరంగా మారుతున్న కారణంగా నేరాల నియంత్రణకు జిల్లా పోలీసుశాఖ చేపడుతున్న ముందస్తు చర్యల్లో భాగంగా మజ్జి కృష్ణ వర్ధన్ అలియాస్ చెర్రీ (22 సం.లు)పై పి.డి. యాక్ట్ అమలు చేయాలని కోరుతూ విజయనగరం 1వ పట్టణ పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయంకు ప్రతిపాదనలు పంపగా, వాటిని సిఫార్సు చేస్తూ జిల్లా కలెక్టరుకి ప్రతిపాదనలు పంపామన్నారు. నిందితుడు మజ్జి కృష్ణ వర్ధన్ పై ఇప్పటికే విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషనులో సస్పెక్ట్ షీటు ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. 1వ పట్టణ పోలీసుల ప్రతిపాదనలను జిల్లా కలెక్టరు ఎస్.రాంసుందర్ రెడ్డి పరిశీలించి, నిందితుడి మజ్జి కృష్ణ వర్ధన్ ప్రవర్తన సమాజానికి ప్రమాదకరంగా ఉందని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తిగా మారుతున్నాడని భావించి, నిందితుడును నిర్బందించి, విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించమని ఉత్తర్వులు జారిచేసారన్నారు. కావున నిందితుడిని విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించామని ఎస్పీ తెలిపారు. శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగించినా, చైన్ స్నాచింగ్స్, రోబరీ, గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణకు పాల్పడినా, భూదురాక్రమాలకు పాల్పడినా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, సమాజానికి ప్రమాదకరంగా మారితే ఉపేక్షించేది లేదన్నారు. అటువంటి నిందితులను గుర్తించి, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు చేపట్టడానికి వెనుకాడబోమన్నారు. నిందితుల ప్రవర్తనను ఎప్పకప్పుడు పరిశీలించి, అటువంటి వ్యక్తులపై షీట్లు ప్రారంభించడం, పి.డి. యాక్టుకు ప్రయోగించడం, నేరాల నియంత్రణకు ముందస్తుగా నిర్బందిస్తామన్నారు. కావున, నిందితులు సత్ప్రవర్తనతో, చట్టాన్ని గౌరవిస్తూ జీవించాలని, నేర ప్రవృత్తిని విడనాడాలన్నారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులపైనా, వివిధ క్రిమినల్ కేసుల్లో అరెస్టుకాబడిన నిందితులపై నిరంతర నిఘా ఉంటుందని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# కేంద్ర బడ్జెట్--2026 ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ దిశకు బలమైన పునాది

**టి డి పి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 01:** విక్షిత్ భారత్ విజన్ 2047 సాకారానికి పునాది వేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్--2026 దేశ భవిష్యత్‌కు స్పష్టమైన మార్గదర్శకంగా నిలుస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. ఆత్మనిర్భర్ భారత్ భావనకు మరింత బలం చేకూర్చుతూ, యువశక్తి, నారీశక్తి, రైతులు, ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాలు, దివ్యాంగులు, ఎంఎస్ఎంఈలు కేంద్రంగా రూపొందిన ఈ బడ్జెట్ దేశ ఆర్థిక ప్రయాణాన్ని స్థిరంగా ముందుకు తీసుకెళ్తుందన్నారు.ద్రవ్యలోటును నియంత్రిస్తూ, మౌలిక వసతులు, పరిశ్రమలు, టెక్నాలజీ, పర్యావరణ పరిరక్షణ, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాలకు సమతుల్య ప్రాధాన్యం ఇవ్వడం భవిష్యత్ తరాలకు బలమైన పునాదిగా నిలుస్తుందన్నారు. భారత్ త్వరలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందన్న విశ్వాసానికి ఈ బడ్జెట్ పునరుద్ధరణ అని తెలిపారు. **ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర బడ్జెట్‌తో విశేష లాభాలు** కేంద్రబడ్జెట్-2026లో ఆంధ్ర ప్రదేశ్‌కు అనేకరంగాల్లో స్పష్టమైన అవకాశాలు లభించడం రాష్ట్ర అభివృద్ధికి శుభసూచకమని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ప్రజా మూలధన వ్యయానికి రూ.12.2 లక్షల కోట్ల కేటాయింపు, కొత్త ఫ్రైట్ కారిడార్లు, జాతీయ జలమార్గాల విస్తరణ, సముద్ర విమానాల ప్రోత్సాహం వంటి నిర్ణయాలు ఏపీ లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయన్నారు. విశాఖపట్నం కాకినాడ పోర్ట్ కారిడార్‌ను ఆగ్నేయాసియా వాణిజ్యానికి ప్రధాన ద్వారంగా తీర్చిదిద్దే అవకాశాలు ఈ బడ్జెట్‌తో మరింత విస్తరిం చాయని చెప్పారు.పోలవరం సాగునీటి ప్రాజెక్టుకు రూ.3,320 కోట్ల కేటాయింపు ద్వారా రాష్ట్ర వ్యవసాయం, నీటి భద్రతకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యం స్పష్టమైందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే లక్షలాది రైతులకు శాశ్వత సాగునీటి భరోసా లభిస్తుందని తెలిపారు. పరిశ్రమలు, అరుదైన ఖనిజాలు, టెక్నాలజీకి ఊపిరి ఆంధ్రప్రదేశ్‌ను అరుదైన ఖనిజాల (రేర్ ఎర్త్ మినరల్స్) కారిడార్ రాష్ట్రంగా కేంద్ర బడ్జెట్‌లో స్పష్టంగా పేర్కొనడం చారిత్రాత్మక నిర్ణయమని పల్లా అన్నారు. మైనింగ్, ప్రాసెసింగ్, పరిశోధన, విలువ జోడింపు రంగాల్లో భారీ పెట్టుబడులకు ఇది దారి తీస్తుందన్నారు. దిగుమతులపై ఆధారాన్ని తగ్గించేందుకు మూడు కెమికల్ పార్కుల ఏర్పాటు, ప్లగ్ అండ్ ప్లే మోడల్‌లో పరిశ్ర మలకు మౌలిక వసతులు కల్పించడం ఏపీకి పెద్ద అవకాశమన్నారు .ఎలక్ట్రానిక్స్ భాగాల తయారీకి రూ.40 వేల కోట్ల కేటా యింపు, సెమీకండక్టర్ ఇండియా మిషన్ 2.0 ద్వారా పరికరాలు, మెటీరియల్స్ తయారీకి ప్రోత్సాహం ఇవ్వడం శ్రీ సిటీ వంటి ఏపీ ఎలక్ట్రానిక్స్ క్లస్టర్లకు మేలు చేస్తుందన్నారు. టన్నెల్ బోరింగ్ యంత్రాలు, అత్యాధునిక అగ్నిమాపక పరికరాల దేశీయ తయారీ కూడా మౌలిక వసతుల రంగంలో స్వయం సమృద్ధిని పెంచుతుందన్నారు.

**బయోఫార్మా, హెల్త్‌కేర్, మెడికల్**

9లో

# చింతలవీధిలో రూ. 1.50 కోట్లతో నిర్మించిన 'ఎస్.ఆర్. శంకరన్ ఆడిటోరియం' ప్రారంభం

**ఎస్.సి.ఏ నిధులతో అత్యాధునిక హంగులతో నిర్మాణం**





**ఏ ఎస్ ఆర్ జిల్లా (పాడేరు మనం న్యూస్) ఫిబ్రవరి 01 :** ఎస్. ఆర్ శంకరన్ అడిటో రియం ను ప్రారంభించిన రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు, అల్లూరి జిల్లా ఇంచార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి.గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా చింతలవీధి గ్రామంలో ఎస్.సి.ఏ ( ప్రత్యేక కేంద్ర సహాయ ) నిధులు రూ. 1.50 లక్షల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన ఎస్.ఆర్. శంకరన్ ఆడిటోరియాన్ని కొబ్బరికాయ కొట్టి ఘనంగా జిల్లా ఇంచార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఇంచార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజా, అసిస్టెంట్ కలెక్టర్ కె సాహిత్, రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల షిరిసా దేవి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, గిరిజన బిడ్డల, ఉపాధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి నూతన ప్రతిపధనలతో ఐ టి డి ఏ లు ఏర్పాటు చేసిన మహోన్నత వ్యక్తి ఎస్.ఆర్. శంకరన్ అని, వారి పేరు మీద ఈ ఆడిటోరియం నిర్మించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ఆడిటోరియం స్థానిక ప్రజలకు, విద్యార్థులకు వివిధ సాంస్కృతిక, విద్యా సంబంధిత కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా రూపుమాపి, యువత కు ప్రత్యాయంగా స్కాల్ డెవలప్మెంట్, అంతర్ పంటలు, కాఫీ, మెరియాలు పంట వైపు మొగ్గుచూపేలా ప్రోత్యహిస్తున్న మన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వాల సామాన్యంతో ప్రతి గ్రామనికి రోడ్డు, మంచినీటి ఏర్పాట్లు చేస్తూ డోల్ మోత రహిత గ్రామాలు గా,జిల్లాగా రూపు దిద్దుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావన్, గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బొర్రా నాగరాజు, జానపద కళలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపూరి గంగులయ్య, పాడేరు ఎంపీపీ సోనారి రత్నకుమారి, చింతలవీధిగ్రామ సర్పంచ్ వంతల సీతమ్మ,మాజీ ఏంపిపి బోర్ర విజయరాణి,ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ దేవిడ్ రాజు,డిఇ ట్రైబల్ వెల్ఫేర్ సింహాచలం,ఏఇ ట్రైబల్ వెల్ఫేర్ దుర్గాప్రసాద్, జై ట్రైబల్ వెల్ఫేర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంధ్ర కాశ్మీర్ లంబసింగి సమీపంలోని తాజంగిలో తలమానికంగా గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం



**చింతపల్లి: మనం ప్రతినిధి ఫిబ్రవరి 1 :** ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన చరిత్రకు శాశ్వత చిరునామాగా నిలవబోయే ప్రతిష్టాత్మక నిర్మాణం లంబసింగి సమీపంలోని తాజంగి గ్రామం వద్ద రూపుదిద్దుకుంటోంది. 'ఆంధ్ర-కాశ్మీర్'గా పేరుగాంచిన లంబసింగి పర్యాటక ప్రాంతాన్ని మరింత సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా, తాజంగిలో నిర్మిస్తున్న గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం ఈ ప్రాంతానికి తలమానికంగా మారనుంది. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన గిరిజన వీరుల త్యాగాలను, పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాలనే లక్ష్యంతో ఈ మ్యూజియాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సుమారు రూ.35 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు పూర్తయితే, తాజంగి--లంబసింగి ప్రాంతం రాష్ట్ర పర్యాటక పటంలో మరింత బలంగా నిలవనుందని అధికారులు భావిస్తున్నారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో గిరిజనుల పాత్ర అనన్యసాధారణమైనదని చరిత్రకారులు స్పష్టం చేస్తున్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అరణ్య ప్రాంతాల్లో జరిగిన అనేక పోరాటాలకు గిరిజన వీరులే ముందుండి నాయకత్వం వహించారు. అయినప్పటికీ కాలక్రమేణా వారి త్యాగాలు చరిత్ర పుటల్లో తగిన స్థాయిలో ప్రతిఫలించలేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను ఒకే చోట సమగ్రంగా ప్రదర్శించాలనే ఉద్దేశంతో తాజంగిలో ఈ మ్యూజియాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గిరిజన వీరుల విగ్రహాలు, చిత్రపటాలు, వారి జీవిత విశేషాలు, పోరాటాల నేపథ్యాలు ఈ మ్యూజియంలో ప్రదర్శించనున్నారు.

మ్యూజియంలో గిరిజన సమరయోధుల వ్యక్తిగత వివరాలు మాత్రమే కాకుండా, వారు ఉపయోగించిన ఆయుధాలు, దుస్తులు, అప్పటి కాలానికి చెందిన అరుదైన దస్తావేజులు, పత్రాలు కూడా సందర్శకుల కోసం ఉంచనున్నారు. ఈ ప్రదర్శనల ద్వారా స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో గిరిజన సమాజం ఎదుర్కొన్న సవాళు ల్లు, వారి పోరాట పద్ధతులు స్పష్టంగా అవగాహనకు వస్తాయని అధికారులు చెబుతున్నారు. ప్రత్యేక గ్యాలరీల ద్వారా గిరిజనుల సామాజిక జీవితం, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కూడా వివరించనున్నారు. లంబసింగి ఇప్పటికే తన సహజ సౌందర్యంతో దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షిస్తోంది. చలికాలంలో మైనస్ ఉష్ణోగ్రతలు నమోదు కావడం, మంచు పరుచుకున్నట్టుగా కనిపించే దృశ్యాలు ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చాయి. ఇలాంటి




పర్యాటక కేంద్రానికి కేవలం 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న తాజంగి గ్రామం వద్ద గిరిజన మ్యూజియం నిర్మాణం చేపట్టడం ద్వారా లంబసింగి--తాజంగి పర్యాటక కారిడార్‌ను అభివృద్ధి చేసే అవకాశం ఏర్పడింది. ఈ కారిడార్ అభివృద్ధి పూర్తయితే, లంబసింగి సందర్శించే ప్రతి పర్యాటకుడు తాజంగి మ్యూజియాన్ని కూడా సందర్శించే పరిస్థితి ఏర్పడనుందని అధికారులు అంచనా వేస్తున్నారు. లంబసింగి నుంచి తాజంగి వరకు ఉన్న మార్గాన్ని పర్యాటక దృక్పథంతో అభివృద్ధి చేయాలనే యోచనలో ప్రభుత్వం ఉంది. రహదారి విస్తరణ, సూచిక బోర్డులు, వ్యూ పాయింట్లు, పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటు ద్వారా ఈ మార్గాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దనున్నారు. దీని వల్ల పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉందని, అదే సమయంలో స్థానికులకు ఉపాధి అవకాశాలు విస్తరించనున్నాయని అధికారులు చెబుతున్నారు. చింతపల్లి ఏజెన్సీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఈ గిరిజన మ్యూజియానికి సంబంధించి నిధుల కొరత లేదని ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకర్రావు ఇప్పటికే స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. ఇటీవల చింతపల్లి ప్రాంతంలో పర్యటించిన ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకర్రావు, తాజంగిలో జరుగుతున్న మ్యూజియం నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి, నాణ్యత ప్రమాణాల్లో ఎలాంటి లోపాలు లేకుండా, నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మరియు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సంయుక్తంగా ఈ గిరిజన మ్యూజియం నిర్మాణానికి 2021లో శ్రీకారం చుట్టాయి. సీఎస్ఎస్,మరియు ఇ ఐ శాఖల నుంచి సుమారు రూ.35 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును




ప్రారంభించారు. లంబసింగి పరిసర ప్రాంతాలను సమగ్ర పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పాటు, గిరిజనుల చరిత్రను శాశ్వతంగా నిలిపే ఉద్దేశంతో ఈ మ్యూజియాన్ని రూపకల్పన చేశారు. ఆధునిక వసతులతో పాటు గిరిజన సంప్రదాయ శైలిని ప్రతిబింబించేలా భవన నమూనాను రూపొందించారు. మ్యూజియం ప్రాంగణంలో గిరిజన సంస్కృతి, జీవన విధానం ప్రతిఫలించే శిల్పాలు, గోడచిత్రాలు, కళాకృతులు ఏర్పాటు చేయనున్నారు. గిరిజనుల పండుగలు, సంప్రదాయాలు, జీవనశైలి, పోరాట తత్వాన్ని తెలియజేసేలా ప్రత్యేక గ్యాలరీలను రూపొందించనున్నారు. స్వాతంత్ర్య పోరాట కాలంలో గిరిజన వీరులు ఉపయోగించిన ఆయుధాలు, దుస్తులు, వస్తువులు ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి ఆడియో విజువల్ ప్రదర్శనలు ఏర్పాటు చేయాలనే యోచన కూడా ఉంది. ఈ మ్యూజియం పూర్తయితే ఏజెన్సీ ప్రాంతానికే కాకుండా మొత్తం ఆంధ్రప్రదేశ్‌కే ప్రత్యేక గుర్తింపు లభించనుంది. ఇప్పటివరకు లంబసింగి అంటే సహజ సౌందర్యం, చలికాల వాతావరణమే గుర్తుకు వచ్చేది. ఇకపై గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రకు ప్రతీకగా కూడా ఈ ప్రాంతం నిలవనుంది. ముఖ్యంగా గిరిజన యువత తమ పూర్వీకుల త్యాగాలను తెలుసుకుని గర్వపడే అవకాశం ఈ మ్యూజియం ద్వారా కలుగుతుందని స్థానికులు భావిస్తున్నారు. స్థానిక గిరిజన సంఘాలు, ప్రజాసంఘాలు ఈ మ్యూజియం నిర్మాణాన్ని హర్షాతిరేకంగా స్వాగతిస్తున్నాయి. తమ చరిత్రకు న్యాయం జరుగుతోందని వారు అభిప్రాయపడుతున్నారు. గతంలో గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు తగిన గుర్తింపు దక్కలేదన్న భావన ఉండేదని, ఇప్పుడు ఈ మ్యూజియం ద్వారా వారి కీర్తి చిరస్థాయిగా నిలిచిపోతుందని గిరిజన పెద్దలు అంటున్నారు. విద్యార్థులకు ఇది ఒక జీవంతమైన చరిత్ర పాఠశాలగా ఉపయోగపడనుందని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.

మ్యూజియం ప్రారంభం తర్వాత పర్యాటకుల రాక గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా విస్తరించనున్నాయి. హోటళ్లు, లాడ్జీలు, రవాణా సేవలు, పర్యాటక గైడ్‌లు, హస్తకళల విక్రయాలు వంటి రంగాల్లో గిరిజన యువతకు ఆదాయం లభించే అవకాశం ఉంది. అలాగే స్థానిక ఉత్పత్తులకు మార్కెట్ ఏర్పడే పరిస్థితి కూడా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే లంబసింగి తాజంగి ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి, వసతి సదుపాయాలు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల మెరుగుదలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మ్యూజియం ప్రారంభానికి అనుసంధానంగా పర్యాటక మౌలిక వసతుల విస్తరణకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. దీని వల్ల ఈ ప్రాంతం దీర్ఘకాలికంగా అభివృద్ధి చెందే అవకాశాలు




మెరుగవుతాయని అధికారులు పేర్కొంటున్నారు. మొత్తంగా చూస్తే, ఆంధ్ర-కాశ్మీర్‌గా పేరుగాంచిన లంబసింగి సమీ పంలోని తాజంగిలో నిర్మిస్తున్న గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం ఒక చారిత్రక మైలురాయిగా నిలవనుంది. చరిత్ర, సంస్కృతి, పర్యాటకం మేళవింపుతో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టు పూర్తయితే, గిరిజనుల పోరాట చరిత్రకు దేశవ్యాప్తంగా మరింత గౌరవం లభించనుంది. తాజంగి లంబసింగి ప్రాంతం ఇకపై సహజ సౌందర్యానికి మాత్రమే కాదు, గిరిజనుల వీరగాథలకు కూడా శాశ్వత చిరునామాగా మారనుంది.

# అరకు అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

## -మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**అరకు, మనం న్యూస్ ఫిబ్రవరి 1:** గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పర్యాటక రంగ విస్తరణే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి మరియు స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. అరకు ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం అరకు ఫైనరీలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అరకు సంస్కృతిని, కళలను ప్రపంచవ్యాప్తం చేసేందుకు అరకు మండలం చొంపి గ్రామంలో 200 ఎకరాల్లో 'అరకు ఆర్ట్ విలేజ్' ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్లు, ప్రముఖ ఆర్కిటెక్ట్‌ల సలహాలతో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టును, ఈ ఏడాది ఆగస్టు 9న 'ప్రపంచ ఆదివాసి దినోత్సవం' సందర్భంగా ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న కవులు, కళాకారులకు ఒక గొప్ప వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రలోని ఏడు ఏజెన్సీ నియోజకవర్గాల్లో ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించి, లి'డోలి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 500 కోట్ల రూపాయలతో గ్రామాలకు రోడ్ల అనుసంధాన కార్యక్రమం చేపడుతున్నామని, ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. అరకు కాఫీకి సాటిగా స్థానిక చిరుధాన్యాలతో తయారు చేసిన 'అరకు కౌన్' మరియు లి'అరకు తాలి'లిలిలను పర్యాటకులకు పరిచయం చేస్తామన్నారు. పర్యాటక రంగం ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు క్యారవాన్ టూరిజం, హోమ్ స్టే టూరిజం, అడ్వెంచర్ పార్కులు మరియు రిసార్టులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు జరిగిన అరకు ఉత్సవాలు అత్యంత విజయవంతమయ్యాయని తెలిపారు. ఎనిమిది రాష్ట్రాల గిరిజన కళాకారుల ప్రదర్శనలు, అరకు కార్నివాల్, మ్యూజికల్ నైట్స్, హెలీ టూరిజం మరియు గాలికొండ ట్రెక్కింగ్ వంటి కార్యక్రమాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పాపం కార్యకర్త..
# గెలుపు వెనుక నలిగిపోయిన జీవితం



**చింతపల్లి మనం ప్రతినిధి ఫిబ్రవరి 1**
రాజకీయాల్లో గెలుపు ఒక రోజు పండుగలా ఉంటుంది.కానీ ఆ పండుగ వెనుక నలిగిపోయిన జీవితాల గురించి ఎవరూ మాట్లాడరు.ఆ మౌనమే కార్యకర్త శాపం. కార్యకర్త అంటే పేరు కాదు.అది ఒక త్యాగం. ఒక నమ్మకం.ఒక మౌనంగా ఏడిచే జీవితం. ఎన్నికల వేళ అతని జీవితం పార్టీ చుట్టూనే తిరుగుతుంది.వాన పడినా, ఎండ మండినా, ఇంటి అవసరాలు కేకలు వేసినా "మన నేత గెలవాలి" అనే ఒక్క ఆశే అతని శక్తి.ఇంట్లో భార్య అడిగే ప్రశ్నలకు సమాధానం ఉండదు. పిల్లల అవసరాలు కళ్లముందే కనిపించినా మనసును రాయి చేసుకుని బయటకు వెళ్తాడు. రోజు కూలికి వెళితే కనీసం 500 రూపాయలు సంపాదించవచ్చని తెలిసినా,ఆ రోజును కూడా పార్టీ కోసం త్యాగం చేస్తాడు. అప్పులు చేసి బ్యానర్లు వేస్తాడు.పని మానేసి ప్రచారానికి తిరుగుతాడు.అవమానాలు మింగుతాడు.
కేసులు ఎదుర్కొంటాడు.అతని దగ్గర ఒక్క ఆశ మాత్రమే ఉంటుంది."గెలుపు తర్వాత మన మాట వింటారు."ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు అతని కళ్లలో నీళ్లు వస్తాయి.ఆనందంతో కాదు..తన త్యాగం ఫలించిందన్న నమ్మకంతో. కానీ అదే రోజు నుంచి అతని జీవితం మలుపు తిరుగుతుంది.అది గెలుపు వైపు కాదు.నిర్లక్ష్యం వైపు.నేత గెలిచిన వెంటనే అప్పటి దాకా నీడలా వెంట తిరిగిన కార్యకర్త కనిపించకుండా పోతాడు. అతని స్థానంలో అప్పటి దాకా రాజకీయాల్లో కనిపించని నేత కుటుంబ సభ్యులు,వారి బంధువులు, చుట్టుపక్కల వారు ఒక్కసారిగా రంగంలోకి దిగుతారు.నిన్నటి వరకు పార్టీ కార్యక్రమాలే తెలియని వాళ్లే నేడు అధికారానికి ముఖద్వారంగా మారిపోతారు.వారి మాటే శాసనం.వారి అనుమతే ప్రవేశ పత్రం.ఎన్నికల వరకు నాయకుడి కోసం తలుపులు తట్టిన కార్యకర్త,ఇప్పుడు ఆ తలుపులు తెరవాలంటే మధ్యలో బంధువుల గేట్లు దాటాల్సి వస్తుంది.చిన్న చిన్న పదవులు కూడా వారికి దక్కనీయరు."నిన్నటి వరకు మీరు ఎక్కడున్నారు?"అని అడిగే హక్కు కూడా కార్యకర్తకు ఉండదు.నేతల చుట్టూ గేట్లు పెరుగుతాయి.భద్రత పెరుగుతుంది.అధికార భవనాల తలుపులు మూసుకుపోతాయి.
ఫోన్ చేస్తే స్పందన లేదు.కార్యాలయం ముందు నిల్చుంటే "సార్ బిజీ" అనే మాటే మిగులుతుంది.ఎన్నికల ముందు భుజం తట్టిన చేతులే ఇప్పుడు గుర్తు పట్టనట్టు తిరుగుతాయి. పార్టీ కోసం తన గుర్తింపునే త్యాగం చేసిన వాడికి ఆ పార్టీ అధికారంలోకి వచ్చాక గుర్తింపే లేకుండా పోవడం ఇదే అసలైన విషాదం.ఇంట్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది.అప్పులు పెరుగుతాయి.ఉపాధి లేదు.పార్టీ నుంచి ఒక్కఫోన్ కూడా రాదు. పిల్లలు అడుగుతారు "నాన్న, మీ నాయకుడు మనకి ఏం చేశాడు?"తల వంచుకోవడం తప్ప అతనికి సమాధానం ఉండదు.భార్య చూపుల్లో బాధ. తల్లిదండ్రుల చూపుల్లో నిస్సహా యత. సమాజం చూపుల్లో ఎగతాళి.ఈ దేశంలో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తకు న్యాయం జరిగిందని చెప్పే ఒక్క దాఖలూఎక్కడా కనిపించదు.గెలుపు కథల్లో అతని పేరు ఉండదు.అధికార జాబితాల్లో అతని అడ్రస్ ఉండదు.చరిత్రలో అతని త్యాగానికి చోటు ఉండదు.కానీ అతని పిల్లల జీవితంలో ఆ త్యాగం మాత్రం బాధగా మిగిలిపోతుంది. వేదికలపై నేతలు "కార్యకర్తలే మా బలం"అంటూ మాట్లాడుతుంటే ఆ మాటలు విన్న కార్యకర్త ఒంటరిగా కన్నీళ్లు పెట్టుకుంటాడు.ఎందుకంటే ఆ మాటలు తన జీవితంలో అబద్ధమయ్యాయని అతనికి తెలుసు.నేటి రాజకీయాల్లో కార్యకర్త అంటే గెలుపు వరకు అవసరమైన వాడు, అధికారంలో విలువ లేని వాడు.ఇదేనా ప్రజాస్వామ్యం? ఇదేనా నమ్మకానికి ఇచ్చే గౌరవం? చివరి సందేశం రోజు కూలికి వెళితే కనీసం 500 రూపాయలు సంపాదించవచ్చు. ఆ డబ్బుతో పిల్లలకు పుస్తకాలు కొనొచ్చు,ఇంట్లో ఆకలి తీర్చొచ్చు,రేపటి జీవితానికి చిన్న ఆశైనా పెట్టుకోవచ్చు.కానీ రాజకీయాల్లో కార్యకర్తగా పనిచేస్తే...సంవత్సరాలు గడుస్తాయి, జీవితం కరిగిపోతుంది,చివరికి చేతిలో మిగిలేది ఖాళీ జేబు, నిండిన కన్నీళ్లు మాత్రమే.ఇది రాజకీయ సందేశం కాదు...ఇది ఒక తండ్రి గుండె నుంచి వచ్చే పిలుపు.పార్టీల కోసం కాదు మీ కుటుంబ భవిష్యత్ కోసం ఆలోచించండి. జెండాల కోసం కాదు మీ పిల్లల చదువుల కోసం శ్రమించండి.నేతల గెలుపు కోసం కాదు మీ ఇంటి రేపటి కోసం నిలబడండి. పనిచేయండి.కానీ పార్టీల కోసం కాదు.
మీ పిల్లల భవిష్యత్ కోసమే.పాపం కార్యకర్తగా కాదు బాధ్యత గల తండ్రిగా, సమాజ శ్రేయస్సు కు నిలబడండి. ఫలితం ఉంటుంది.

## చింతపల్లి మన్యంలో పుట్టగొడుగుల్లా చికెన్ బిరియాని పాయింట్లు

### ఉపాధి కరవు.. తక్కువ పెట్టుబడి.. పెరుగుతున్న బిరియాని ప్రేమ!




**చింతపల్లి, మనం ప్రతినిధి: ఫిబ్రవరి 1 :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మన్యం ప్రాంతంలో ఇటీవల కాలంలో చికెన్ బిరియాని పాయింట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ప్రధాన రహదారుల వెంట, సంత బజార్లు, బస్‌స్టాండ్లు, పర్యాటక ప్రాంతాల సమీపాల్లో చిన్న చిన్న బిరియాని కేంద్రాలు విస్తరిస్తున్నాయి. ఉదయం నుంచి రాత్రివరకు వెలువడే బిరియాని వాసనతో యువతతో పాటు ప్రయాణికులు ఈ కేంద్రాల వైపు ఆకర్షితులవుతున్నారు.

**ఉపాధి అవకాశాల లేమే ప్రధాన కారణం...** మన్యం ప్రాంతంలో పరిశ్రమలు, స్థిరమైన ఉద్యోగ అవకాశాలు లేకపోవడం వల్ల యువత ఉపాధి కోసం చిన్న వ్యాపారాల వైపు మొగ్గుచూపుతోంది. వ్యవసాయం పూర్తిగా వర్షాలపై ఆధారపడటంతో ఏడాది పొడవునా పని దొరకని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో తక్కువ పెట్టుబడితో త్వరగా ఆదాయం వచ్చే వ్యాపారంగా చికెన్ బిరియాని పాయింట్లు యువతకు ఆశాకిరణంగా మారాయి.గిరిజన ప్రాంతమైనప్పటికీ ఇటీవల కాలంలో బిరియాని వినియోగం గణనీయంగా పెరిగింది. పట్టణ ప్రభావం, సోషల్ మీడియా, యూట్యూబ్ ఫుడ్ వీడియోల కారణంగా యువత బిరియాని వైపు ఎక్కువగా ఆకర్షితమవుతోంది. తక్కువ ధరలో కడుపునిండా భోజనం లభించడంతో బిరియాని పాయింట్ల వద్ద రద్దీ పెరుగుతోంది. రోజుకు వందల ప్లేట్లు అమ్ముడుపోతున్న కేంద్రాలూ లేకపోలేదు.

**తక్కువ ధరకు లభిస్తున్న బ్రాయిలర్ చికెన్...**కెన్ బిరియాని వ్యాపారం విస్తరించడానికి మరో ప్రధాన కారణం బ్రాయిలర్ చికెన్ తక్కువ ధరకు లభించడం. సమీప పట్టణాల నుంచి పెద్ద ఎత్తున చికెన్ సరఫరా అవుతుండటంతో ఖర్చు తగ్గుతోంది. ఒక ప్లేట్ బిరియాని తయారీకి వచ్చే వ్యయం తక్కువగా ఉండటంతో లాభాలు ఎక్కువగా ఉంటున్నాయి. దీనికితోడు బియ్యం, మసాలాలు కూడా తక్కువ పెట్టుబడితో సమకూర్చుకోవచ్చని వ్యాపారులు చెబుతున్నారు.

**తక్కువ పెట్టుబడితో వ్యాపారం...**ఒక చిన్న షెడ్, గ్యాస్ స్టౌవ్, పాత్రలు ఉంటే సరిపోవడంతో బిరియాని పాయింట్ ప్రారంభించడానికి పెద్ద పెట్టుబడి అవసరం లేకపోవడం యువతను ఆకర్షిస్తోంది. కొందరు రోజువారీ కూలీ పనులు మానేసి ఈ వ్యాపారంలోకి అడుగు పెడుతున్నారు. ఒకప్పుడు ఖాళీగా ఉన్న రోడ్డు పక్కలు ఇప్పుడు బిరియాని స్టాళ్లతో నిండిపోతున్నాయి.అయితే ఈ పెరుగుదలతో పాటు ఆహార భద్రత, పరిశుభ్రత అంశాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. అనుమతులు లేకుండా, సరైన వంటశాల ప్రమాణాలు పాటించకుండా కేంద్రాలు నడుస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. పాత మాంసం వినియోగం, మురికివాతావరణంలో వంటలు చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అవసరం.బిరియాని పాయింట్లపై ఫుడ్ సేఫ్టీ శాఖ, పంచాయతీ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. ఉపాధి అవకాశాలు కల్పించడం ఒక వైపు అవసరమైనా, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



**గొలుగొండ ఫిబ్రవరి1మనం న్యూస్:** గొలుగొం మండలం కొమిరి పంచాయతీకి చెందిన పోలుపర్తి సత్యనారాయణకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 1,01,200/- రూపాయలు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అందించడం జరిగింది. ఈ కార్యకమంలో మండల నాయకులు ఎల్లవరం సర్పంచ్ కొల్లి రాంబాబు , చోద్యం సర్పంచ్ ఆదపురెడ్డి గోపాలకృష్ణ మాజీ యూత్ అధ్యక్షులు కర్రి నాయుడు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో నలుగురు మావోయిస్టుల లొంగుబాటు



**అల్లూరి జిల్లా పాడేరు మనం ప్రతినిధి:** పాడేరు ఎస్పీ కార్యాలయంలో ఛత్తీస్ గడ్ రాష్ట్రం సౌత్ బస్తరుకు చెందిన నలుగురు మావోయిస్టులు లొంగిపోయినట్లు అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ తెలిపారు పాడేరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ లొంగిపోయిన నలుగురు ఏసిఎం క్యాడరు కు చెందిన మడవి కోస,నంద, సంగీత,మడియం లక్కుగా తెలిపారు. వీరు పలు ఘటనల్లో పాల్గొన్నారన్నారు ఇప్పటివరకు స్వచ్ఛందంగా 52 మంది మావోయిస్టులు లొంగిపోయారని ఎస్పీ అమిత్ బర్ధర్ తెలిపారు.

## దూషణల రాజకీయాలు ఖండనీయం – – అంబటి వ్యాఖ్యలకు మద్దతిచ్చిన జగన్, బొత్సలపై తీవ్ర విమర్శలు

### -బిజెపి యువ మోర్చా అధ్యక్షుడు వై ఎస్ బోస్




**అల్లూరి జిల్లా పాడేరు మనం ప్రతి నిధి :** పాడేరు కేంద్రంలోని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వ్యక్తిగత దూషణలకు దిగడం రాష్ట్ర రాజకీయ సంస్కృతిని దిగజార్చే చర్య అని తీవ్రంగా ఖండించారు. అంబటి రాంబాబు చేసిన దూషణాత్మక వ్యాఖ్యలు ప్రజలు వినడానికి కూడా చాలా ఇబ్బందికరంగా ఉన్నాయని, ప్రజా జీవితంలో ఉన్న నాయకులు ఇలాంటి భాష ఉపయోగించడం అస్సలు సమంజసం కాదని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలకు మద్దతు ఇవ్వడం ద్వారా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరియు శాసనసభ ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తప్పు సందేశం ఇస్తున్నారని విమర్శించారు. ప్రజల సమస్యలు, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమంపై చర్చించాల్సిన సమయంలో వ్యక్తిగత దూషణలను సమర్థించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కూడా ఇలాంటి దూషణల రాజకీయాలు చేయడం వల్లే ప్రజలు తగిన తీర్పు ఇచ్చి కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇలాంటి వైఖరి కొనసాగితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మరింత కఠినంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు.రాజకీయాల్లో మర్యాద, సంస్కారం, బాధ్యత ఉండాలని, ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే ఇలాంటి దూషణల రాజకీయాలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరనికిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే అసలు లక్ష్యంగా ఉండాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు దారెలా సర్పంచ్ పాండు రంగ స్వామి రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు మాజీ సర్పంచ్ వాసుదేవ్ టీడీపీ నాయకులు త్రినాధ్ అచ్చిబాబు మల్లేష్ రామారావు తదితరులు ఉన్నారు.

# జీకేవీధి మండల అభివృద్ధికి దిశానిర్దేశం-ఏపీ ఎఫ్‌డీసీ రాష్ట్ర డైరెక్టర్‌తో జనసేన నేత కీలక భేటీ



**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 1 మనం ప్రతినిధి :** జీకేవీధి మండల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని జనసేన పార్టీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గేదెల చైతన్యను జీకేవీధి మండల అధ్యక్షులు కోయ్యం బాలరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో వ్యవసాయ, అటవీ ఎకో టూరిజం అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జీకేవీధి మండలంలోని ఆర్వి నగర్ ప్రాంతంలో నిర్వహించిన ఏపీ ఎఫ్‌డీసీ ఫారెస్ట్ పర్యటనలో భాగంగా కాఫీ ప్లాంటేషన్, పెప్పర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలపై అటవీశాఖ అధికారులతో కలిసి సమీక్షించారు. ఆధునిక సాగు విధానాల అమలు ద్వారా పంటల నాణ్యత పెంపు, రైతులకు లాభదాయకమైన మార్కెటింగ్ సౌకర్యాల విస్తరణపై దృష్టి సారించారు. అదేవిధంగా, ఏపీ ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో మండల పరిసర ప్రాంతాల్లో ఎకో టూరిజాన్ని మరింత విస్తరించేందుకు అనువైన ప్రదేశాల గుర్తింపు, భవిష్యత్ కార్యాచరణ రూపకల్పనపై చర్చ జరిగింది. ఈ చర్యల ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, స్థానిక ఆర్థికాభివృద్ధికి గణనీయమైన ప్రోత్సాహం లభిస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు. మండలాన్ని వ్యవసాయం, అటవీ ఉత్పత్తులు, పర్యాటక రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా అధికారులు ఆలోచన చేయాలని జనసేన నేతలు కోరారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్



**మనం న్యూస్ పాతపట్నం :** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు, మెలియపుట్టి మండలాల్లో పలువురు కుటుంబ సభ్యులు అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక నాయుకుల ద్వారా స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావుదృష్టికి తీసుకురాగా వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు సిఫారసు చేసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆ కుటుంబాలకు 2,35,819/- లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్థోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎంర్ఫ్ నిధులు అందిస్తున్నారు. అలాగే ఈ నియోజకవర్గంలో గత పాలకులు ఏరోజైనా సీఎం సహాయనిది కోసం ఒక్క దరఖాస్తు అయిన చేయలేదని నియోజకవర్గ ప్రజలకు గుర్తు చేశారు.

# మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం

**మనం న్యూస్ కొత్తూరు:** ఫిబ్రవరి 2వ తేదీనగ్రామ సచివాలయాల వద్ద ,మరియు ఫిబ్రవరి 5వ తేదీన తహసీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమాలు చేపట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గంగరాపు సింహాచలం పిలుపు నిచ్చారు, కొత్తూరు మండలం మెట్టూరు బిట్టు త్రీ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కర పత్రాల పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు , ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గంగరాపు సింహాచలం మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అప్రజాస్వామీకంగా మంద బలముతో రద్దు చేయడం దుర్మార్గమని ఆయన అన్నారు, పాత చట్టం స్థానంలో వి బి జి రామ్ జి అని కొత్త పథకాన్ని తీసుకురావడం అన్యాయం అన్నారు, మహాత్మ గాంధీని హత్య చేసిన ఆర్ఎస్ఎస్ నాయకుడు నాథూరామ్ గాడ్సే వారసులైన కేంద్ర ప్రభుత్వ పాలకులు దురుద్దేశ పూర్వకంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారని తెలిపారు, పేరు మార్పుతో కాకుండా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి ఈ చట్టంలో అనేక మార్పులు చేపట్టారని ఆయన అన్నారు, ఉపాధి హామీ చట్టం అమలు కోసం గతంలో 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం భరించేదని 10% నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించేదని తెలిపారు, నేడు కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40% భరించాలని, కేంద్ర ప్రభుత్వం చెప్పడం అన్యాయం అన్నారు అంతేకాదు 125 రోజులు పని పెంపుదల చేసినట్లు ప్రజలకు మోసం చేయడం కేంద్ర పాలకులకు తగదని ఆయన అన్నారు



,వ్యవసాయ పనులు సీజన్లో 60 రోజులు పని దినాలు రద్దు చేయాలని కొత్త చట్టంలో పొందుపరిచినట్లు ఆయన చెప్పారు ఈ మోసాన్ని విజ్ఞులైన ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

# ఆంధ్రప్రదేశ్ తూర్పుకాపు జాయింట్ యాక్షన్ కమిటీ,కోర్ టీమ్ సమావేశం








**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** జీవీఎంసీ 6వ వార్డు లక్ష్మీవానిపాలెం స్కూల్ భవనం మరమ్మతులను యుద్ధప్రాతిపదికన మొదలు పెట్టాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. శనివారం 6 వ వార్డు పర్యటనలో భాగంగా స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. భవనం పెచ్చులూడి పోతున్నందున విద్యార్థుల భద్రత పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మరమ్మతులతో సమస్య పరిష్కారం కాని పక్షంలో స్కూల్‌ను వేరే సురక్షిత భవనానికి తరలించాలని సూచించారు. ప్రహరీ గోడ కూడా పడిపోయే పరిస్థితిలో ఉన్నందున ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్కూల్ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. సౌకర్యాలగురించి, విద్యాబోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

**పార్కు నిర్వహణ భేష్ ...**

పీఎం పాలెం ఆఖరి బస్టాప్ హెచ్.బి.కాలనీ సమీపంలోని యోగా థీమ్ పార్కును నిర్వహిస్తున్న అసోసియేషన్ ను గంటా అభినందించారు. వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసుకోవడం సహా పార్కుకు వచ్చే వారు కూర్చోవడానికి వెసులుబాటు కల్పిస్తున్నామని, ఫంక్షన్ల కోసం పార్కు ప్రదేశాన్ని అద్దెకు ఇస్తున్నామని నిర్వాహకులు వివరించారు. పార్కును చక్కగా అభివృద్ధి చేస్తున్న అసోసియేషన్ ను ఆదర్శంగా తీసుకుని.. మిగిలిన ప్రాంతాల్లో కూడా ఆయా కాలనీ అసోసియేషన్లు పార్కులను దత్తత తీసుకోవాలని సూచించారు. కాలనీ వాసులు రూ.5 లక్షలు ఖర్చు చేసి పార్కులో మౌలిక సదుపాయాలు కల్పించామని తెలియజేయగా.. ఇకమీదట పార్కులో కావాల్సిన పనులు జీవీఎంసీ చేపడుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం పీఎం పాలెంలో జీవీఎంసీ ఓపెన్ స్పేస్ స్థలాన్ని సందర్శించి.. ఆ ఖాళీ స్థలంలో తక్షణమే పార్కు, వాకింగ్ ట్రాక్ వంటి వసతులను ఏర్పాటు చేయాలన్నారు.

**రోడ్డు మీద డెబ్రీస్ ఇంకా ఎంతకాలం ఉంచుతారు?**

పీఎం పాలెం మెయిన్ రోడ్డు వెంబడి డ్రైనేజీ పక్కనే కుప్పలుగా వేసిన డెబ్రీస్ ను తక్షణమే తొలగించాలని గంటా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. ప్రధాన కాల్వల పైన వేసిన ప్రైవేట్ పలకలను పగలగొట్టడం వల్ల పోగైన డెబ్రీస్ కారణంగా ట్రాఫిక్ కు కూడా ఇబ్బంది కలుగుతోంది. సంక్రాంతి ముందు చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో డెబ్రీస్ ఇప్పటికీ ఎందుకు క్లియర్ చేయలేదని జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడిని, ఏసీపీ శాస్త్రిని ప్రశ్నించారు. ఇంకా ఎంతకాలం ఉంచుతారని అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, యార్లగడ్డ జీవన్ కుమార్, గరే గుర్నాథ్, మాన్యాల సోంబాబు, మొల్లి లక్ష్మణరావు, దాసరి శ్రీనివాస్, లొడగల జానకిరామ్, నాగోతి సత్యనారాయణ, కృష్ణయ్య, సంతోష్ నాయుడు, గొల్లంగి ఆనంద్ బాబు, మామిడి దుర్గారావు, అచ్యుతరావు, నాగోతి సూర్య ప్రకాష్, పి. నాగేశ్వరరావు, వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు నోరు అదుపులో పెట్టుకో...!

- తక్షణం సీఎం చంద్రబాబుకు క్షమాపణ చెప్పు
- మాకు నోళ్లున్నాయి , మేము మాట్లాడగలం
- టిడిపి రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాస్
- ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు









**ఎటపాక మనం న్యూస్:** క్యారెక్టర్ లేని కొంతమంది , మాజీ మంత్రుల స్థాయి మరచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని అసభ్యంగా విమర్శించడం చాలా దురదృష్టకరమని టిడిపి రాష్ట్ర నాయకులు మువ్వ శ్రీనివాస్ , ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు , ఎటపాక మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య , సొసైటీ అధ్యక్షులు మాచినేని రాజేష్ అన్నారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై నాయకులు తీవ్రంగా స్పందించారు. అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఖండించి తక్షణం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి కూటమి ప్రభుత్వం తీసుకువస్తున్న పెట్టుబడులను చూసి ఓర్వలేక వైకాపా వారు మాటలతో ఇలా దాడి చేస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబుపై అంబటి చేసిన వ్యాఖ్యలను తాము జీర్ణించు కోలేకపోతున్నామన్నారు. తమ నాయకుడు చంద్రబాబు నాయుడు తమకు నేర్పిన క్రమశిక్షణ , ప్రజాస్వామ్యం గురించి తాము బాధ్యతగా ఉంటున్నామన్నారు. అందుకే తమ పార్టీ నాయకులు , కార్యకర్తలు ఎప్పుడూ లైన్ దాటరన్నారు. కానీ ఈరోజు తమ దైవ సమాన నాయకుడు చంద్రబాబుపై అసభ్య "ల"కారాలతో మాట్లాడారని అ నుంచి అమ్మహా వరకు లకారాలతో తమ పార్టీ వాళ్లు కూడా మాట్లాడగలరని పేర్కొన్నారు. కానీ ప్రజాస్వామ్యంలో మన స్థాయిని గుర్తుంచుకోవాలన్నారు. కడప ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి సతీమణిపై కామెంట్ చేసినోడిని సస్పెండ్ చేసిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. మంత్రి పదవి చేపట్టినప్పుడు ఏమీ చేయలేకపోయిన అంబటి రాంబాబు ఇప్పుడు "నోటికొచ్చినట్టు వాగుతున్నాడు" అని మండిపడ్డారు. మరోవైపు వైకాపాలో క్రమశిక్షణ లోపిస్తోందని , గత ఎన్నికల్లో 11 సీట్లకు పడిపోయినా సిగ్గు లేదని విమర్శించారు. ఇప్పటికైనా నీ నోరు , నీ ఒళు అదుపులో పెట్టుకో అంబటి రాంబాబు లేనిపక్షంలో మా సమాధానం మరోలా ఉంటుందని నాయకులు మువ్వ శ్రీనివాస్ , దొంతు మంగేశ్వరరావు , ఎటపాక మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య , సొసైటీ అధ్యక్షులు మాచినేని రాజేష్ ఘాటుగా హెచ్చరించారు. వయసు రీత్యా నోరు తప్పి మాట్లాడేసానంటే కుదరదని అంబటి రాంబాబు తప్పకుండా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## మాఘ పౌర్ణమి వేళ కనీస ఏర్పాట్లు కరువు



భీమునిపట్నం, మనం ప్రతినిధి: మాఘ పౌర్ణమి అంటే పవిత్ర స్నానాలకు ప్రసిద్ధి, సాక్షాత్తు దేవతలే భువిపైకి వచ్చి నదుల్లో స్నామాచరిస్తారని పురాణ గాథ. ఒకవేళ నదీ స్నానం చేయలేని వారు సముద్రంలో స్నామాచరిస్తారు అదీ కుదరకపోతే ఇంటి దగ్గరే స్నానం ఆచరిస్తూ 'గంగ చ యమునే చైవ' అనే శ్లోకాన్ని పఠిస్తారు. ఈ మాఘ పౌర్ణమి తిథి వందేళ్లకు ఒకసారి వస్తుంది. అటువంటి రోజు భీమిలి సముద్ర తీరంలో వంద లాది భక్తులు స్నామాచరిస్తారు. ఇటువంటి సమయంలో అధికారులు కనీస ఏర్పాట్లు చేయకపోవడంపై స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. మహిళలు వస్త్రాలు మార్చుకోవడానికి కూడా ఇక్కడ ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడింది. ఇటీవల భీమిలిలో నిర్వహించిన విశాఖ ఉత్సవాల ఏర్పాట్ల విషయంలో స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు అధికారులు తీరు పై అసహనం వ్యక్తం చేశారు. వందలాదిమంది భక్తులు వచ్చే సమయంలో ముందస్తు ఏర్పాట్లు చేసి ఉంటే బాగుండేది అని స్థానిక ప్రజలు అంటున్నారు.

## ఉచితంగా హోమియో మందులు పంపిణీ



**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** స్థానిక చిన్న బజార్ డచ్ వీధిలో కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 90 వ ఉచిత హోమియో వైద్య శిభిరం నిర్వహించినట్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి తెలియచేసారు. ఈ వైద్యశిభిరంలో 90మందికి పరీక్షలు నిర్వహించి ఉచితముగా హోమియో మందులు పంపిణీ చేసారు. తమ సంస్థ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ వైద్య శిభిరం ఏర్పాటు చేసినట్లు శ్రీరాం తెలియచేసారు. ఈ కార్యక్రమంలో హోమియో వైద్యులు టి.జగన్నాధ రావు, టి.జె.మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కే ఎస్ ఎన్ మూర్తి, కె.చంద్ర శేఖర్, కే.వి. భానోజిరావు, కే. శ్రీనివాసరావు, కే. చంద్ర శేఖర్ మరియు ఫౌండేషన్ సభ్యులు, రాంబాబు, శ్రీనివాసరావు, ఎం.శంకర్, బాల మాస్టర్, గంధ రాము, కిషోర్, లక్ష్మణరావు, దివ్య, భారతి, పాల్గొన్నారు.

## చిక్కాల యూత్ ఆధ్వర్యంలో ఆరు వేల మంది భక్తులకు మజ్జిగ పంపిణీ




**పాయకరావుపేట,ఫిబ్రవరి 1 మనం:** మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదివారం మండలంలోని పెంటకోట బీచ్ వద్ద సముద్రం స్నానాలు ఆచరించేందుకు వెలుతున్న భక్తులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు ఆదేశాల మేరకు చిక్కాల యూత్ సభ్యులు ఆధ్వర్యంలో ప్రతీ యేటా మాదిరిగానే ఈ ఎడాది కూడా భక్తులకు మజ్జిగ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేపల తాతాజీ, బొలిశెట్టి శ్రీను, చిక్కాల యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే కుట్రను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 5న మండల కేంద్రాల్లో ధర్నాలు

**అల్లూరి జిల్లా పాడేరు మనం ప్రతి నిధి :** పాడేరు మండలంలో ఉపాధి హామీ చట్టం (ఎమ్ జిఎన్ఆర్ఈజిఏ)పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) పార్టీ ఇంటింటా ప్రచారం, సంతకాల సేకరణ కార్యక్రమాలను ఊపందుకునేలా నిర్వహిస్తోంది. గతంలో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలని, మోడీ ప్రభుత్వం చేపట్టిన సవరణలు, రద్దు చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస ఒక ప్రకటనలో తెలిపారు.జనవరి 30న మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు పోరాడతామని ప్రతిజ్ఞ



చేశాము. జనవరి 30 నుండి ఫిబ్రవరి 2 వరకు సంతకాల సేకరణ చేసి గ్రామ సచివాలయాల్లో మహజర్లు సమర్పిస్తాం. ఫిబ్రవరి 5 వరకు విస్తృత ప్రచారం కొనసాగిస్తాము. ఫిబ్రవరి 5న మండల కేంద్రాల్లో ధర్నాలు/ నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.



**అల్లూరి జిల్లా పాడేరు మనం ప్రతి నిధి :** పాడేరు మండలంలో ఉపాధి హామీ చట్టం (ఎమ్ జిఎన్ఆర్ఈజిఏ)పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) పార్టీ ఇంటింటా ప్రచారం, సంతకాల సేకరణ కార్యక్రమాలను ఊపందుకునేలా నిర్వహిస్తోంది. గతంలో ఉన్న

## చిక్కాల యూత్ ఆధ్వర్యంలో ఆరు వేల మంది భక్తులకు మజ్జిగ పంపిణీ

ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలని, మోడీ ప్రభుత్వం చేపట్టిన సవరణలు, రద్దు చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 30న మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు పోరాడతామని ప్రతిజ్ఞ చేశాము. జనవరి 30 నుండి ఫిబ్రవరి 2 వరకు సంతకాల సేకరణ చేసి గ్రామ సచివాలయాల్లో మహజర్లు సమర్పిస్తాం. ఫిబ్రవరి 5 వరకు విస్తృత ప్రచారం కొనసాగిస్తాము. ఫిబ్రవరి 5న మండల కేంద్రాల్లో ధర్నాలు/ నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

## ముఖ్య మంత్రి చంద్రబాబు పై అంబటి వ్యాఖ్యలు అనుచితం..

**రోలుగుంట మనం న్యూస్ ఫిబ్రవరి ఒకటో తారీకు:**
**వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్..**
**విమర్శలు హద్దులు దాటొద్దని వైకాపా నాయకులకు హితవు పలికిన ..**
**తెలుగుదేశం పార్టీ బీసీ యాత సాధికారత రాష్ట్ర కన్వీనర్ ఒనుం శ్రీనివాసరావు**



**దేవరాపల్లి మనం ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర బి సి యాత సాధికారత రాష్ట్ర కన్వీనర్ ఒనుం శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చోడవరం నియోజవర్గం రోలుగుంట లో ఆయన మాట్లాడుతూ అంబటి వ్యాఖ్యలు అత్యంత అనుచితంగా బాధ్యతా రహితంగా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తిపై బూతు మాటలతో దూషణలకు దిగడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు.అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకుని, ముఖ్యమంత్రికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఒనుం శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. రాజకీయాల్లో విమర్శలు హద్దులు దాటితే ప్రజలు ఏమాత్రం సహించరని హెచ్చరించారు. వైకాపా నాయకులు తమ మాటల పట్ల సంయమనం పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఉన్న ఇలాంటి వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ బిసి యాత సాధికారత రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండిస్తోందని ఒనుం శ్రీనివాసరావు స్పష్టం

## జీకేవీధిలో ఎట్టకేలకు ఊపందుకున్న ఎకో కాఫీ పల్పింగ్ యూనిట్

**-వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఐదేళ్లు అర్ధాంతరంగా నిలిచిన ప్రాజెక్ట్**
**-కూటమి ప్రభుత్వ హయాంలో రూ.3.5 కోట్ల నిధులతో పునఃప్రారంభం**
**-ఉపాధి, ఆదాయం, అభివృద్ధికి కొత్త దారులు తెరవనున్న ఎకో పల్పింగ్ యూనిట్**






**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 1 మనం ప్రతినిధి :** మండలంలోని కాఫీ రైతులకు వరంగా మారాల్సిన ఎకో కాఫీ పల్పింగ్ యూనిట్ పనులు ఐదేళ్ల సుదీర్ఘ విరామం అనంతరం తిరిగి ప్రారంభమయ్యాయి. గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్య పాలనకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచిన ఈ ప్రాజెక్ట్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ ఊపందుకోవడంతో కాఫీ రైతుల్లో, గిరిజన ప్రాంత ప్రజల్లో ఆనందం వెల్లువెత్తుతోంది.గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో 2019 సంవత్సరంలో కోట్ల రూపాయల నిధులతో ఈ ఎకో కాఫీ పల్పింగ్ యూనిట్ పనులు ప్రారంభమయ్యాయి. గిరిజన ప్రాంతాల్లో కాఫీ సాగును ప్రోత్సహించడం, రైతులకు న్యాయమైన ధరలు కల్పించడం, మధ్యవర్తుల దోపిడీ నుంచి విముక్తి కల్పించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంది.అయితే తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఈ కీలక ప్రాజెక్ట్‌ను పూర్తిగా విస్మరించింది. నిధులు నిలిపివేయడం, పనులపై పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. కాఫీ గింజల ప్రాసెసింగ్ కోసం తీసుకువచ్చిన ఖరీదైన భారీ యంత్రాలు సంవత్సరాల తరబడి ఉపయోగం లేకుండా ఉండి తుప్పుపట్టిపోయాయి. దీంతో కాఫీ రైతుల ఆశలు నైరాశ్యంగా మారాయి.ఈ నిర్లక్ష్యంపై స్థానిక ప్రజలు, రైతులు పలుమార్లు ఆందోళన వ్యక్తం చేసినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదనే విమర్శలు వినిపించాయి. పలు పత్రికల్లో వచ్చిన వరుస కథనాల అనంతరం పరిస్థితిపై స్పందించిన అధికారులు, కూటమి ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్ట్‌కు తిరిగి ప్రాణం పోశారు. తాజాగా రూ.3.5 కోట్ల నిధులు మంజూరు చేస్తూ పనులను పునఃప్రారంభించడం విశేషం.ఎకో కాఫీ పల్పింగ్ యూనిట్ పూర్తిస్థాయిలో పనిచేస్తే కాఫీ పండ్ల ప్రాసెసింగ్ స్థానికంగానే జరిగి, రైతులకు ఉత్పత్తి వ్యయాలు తగ్గే అవకాశం ఉంది. కాఫీ నాణ్యత పెరగడం ద్వారా మంచి ధర లభించడంతో పాటు, గిరిజన ప్రాంతాల్లో కాఫీ సాగు మరింత విస్తరించే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా స్థానిక నిరుద్యోగ యువతకు నేరుగా ఉద్యోగాలు, పరోక్షంగా ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.ఐదేళ్ల నిరీక్షణ అనంతరం ఎకో పల్పింగ్ యూనిట్ పనులు మళ్లీ ప్రారంభమవడం పట్ల కాఫీ రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నష్టపోయిన తాము, ఇప్పుడు కూటమి ప్రభుత్వ హయాంలో తమ సమస్యలకు పరిష్కారం లభిస్తోందని రైతులు అభిప్రాయపడుతున్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి యూనిట్‌ను త్వరగా ప్రారంభించాలని, భవిష్యత్తులో ఇలాంటి అభివృద్ధి పనులు మధ్యలో ఆగిపోకుండా పర్యవేక్షణ పెంచాలని రైతులు అధికారులను కోరుతున్నారు.


## శంకరరావుకు ఆర్థిక సహాయం అందచేసిన టైల్స్ మార్బుల్ గ్రానైట్ వర్కర్స్ సంక్షేమ సంఘం



పాయకరావుపేట,ఫిబ్రవరి 1 మనం : పట్టణంలోని 5వ,వార్డు, కరణం గారి వీధికి చెందిన సంఘ సభ్యుడు కంబాల శంకరరావుకు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కాళ్ళు,చెయ్యి లాగి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ప్రస్తుతం ఇంటి వద్ద చికిత్స పొందు తున్నాడు. ఈ విషయం తెలు సుకున్న తుని,పాయకరావుపేట శ్రీ భద్రకాళీ టైల్స్, మార్బుల్ గ్రానైట్ వర్కర్స్ సంక్షేమ సంఘం సభ్యులు శంకరరావు ఇంటికి వెళ్లి పరామర్శించారు. సంఘం సభ్యులు సమకూర్చిన సాయంతో శంకరరావుకు 26,100 రూపా యలు ఆర్థిక సహాయాన్ని సంఘం ప్రెసిడెంట్ వెలగా శ్రీని వాస్ అందజేశారు. ఈ కార్యక్ర మంలో సంఘం ఉపాధ్యక్షులు దాసరి విజయ్, సెక్రటరీ వన మాల రాంబాబు, జాయింట్ సెక్ర టరీ సిద్దాన సతీష్, కోశాధికారి గర్లంక శివ, సభ్యులు విశ్వ నాథుల ప్రకాష్, గుర్రం బాబ్జీ, దొరబాబు, శ్రీను, జగన్ పాల్గొన్నారు.

## వీఆర్వోల సంఘం నాయకుడు వెంకట అప్పారావుకు సత్కారం

**ఆనందపురం. మనం న్యూస్ ( ఫిబ్రవరి 1 )** ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ జేవీసీ విశాఖ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన పోతిన వెంకట అప్పారావును స్థానికులు మర్యాదపూర్వకంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ సభ్యుడు లావేటి జగన్నాథరావు, ఓ ఎస్ జి ఫౌండేషన్ శివ దళాయి, స్వచ్ఛంద సేవకుడు ఉప్పాడ నవీన్ ఆయనను కలిసి సాలువా కప్పి, పూలమాల వేసి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.గ్రామాభివృద్ధి, ఉద్యోగుల సంఘం కోసం అప్పారావు చేస్తున్న సేవలను వారు ప్రశంసించారు. కొత్త బాధ్యతల్లో మరింత విజయాలు సాధించి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ సత్కార కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు పై సిపిఎం నిరసనలు




**అనంతగిరి ఫిబ్రవరి 1మనంన్యూస్:** అనంతగిరి మండలం కాశీ పట్టణం పంచాయతీ మండపర్తి తట్టవలస పందిరి మామిడి వలస గ్రామాలలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాశీపట్నం జోన్ సిపిఎం పార్టీ నాయకులు గొరిడ్డిపల్లి దేముడు కాకర సింగులు ఆ గ్రామాలలో పర్యటించి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు పునరుద్ధించి జి రామ్ జి ఈ పేరు రద్దు చేయాలని కాశీపట్నం పంచాయతీకి చెందిన వివిధ గ్రామాలలో విస్తృతంగా పర్యటన చేసి గ్రామసభలలో ప్రజలకు తెలియపరచడం జరిగింది కేంద్ర ప్రభుత్వం 125 రోజులు పచ్చి బూటకం అని వారు తెలిపారు. ఉపాధి వేతన దారులతో ఉపాధి హామీ ప్రతిజ్ఞను గ్రామస్తులతో చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో చింత రాంబాబు కుర్ర తరుణ్ మాదల చిన్నయ్య బడ్డాన సన్యాసి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థి అదృశ్యంపై ఫిర్యాదు



**ఆనందపురం. మనం న్యూస్ ( ఫిబ్రవరి):** మండలంలోని గొట్టిపల్లి పంచాయతీ బీమలమెట్ట పాలెం గ్రామానికి చెందిన ఓ విద్యార్థి అదృశ్యమైనట్లు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు అందింది. వివరాల్లోకి వెళితే బీమల మెట్టపాలెం గ్రామానికి చెందిన బోద సింగి వెంకటలక్ష్మి కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది.ఆమెకి ఇద్దరు పిల్లలు కాగా కొడుకు బోద సింగ్ వినయ్ (20) కొమ్మాది గాయత్రి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతున్నాడు గత నెల 29 ఉదయం సుమారు పది గంటలకి ఫ్రెండ్స్ తో కలిసి అన్నవరం దేవాలయమునకు వెళ్తానని ఇంటిలో చెప్పి వెళ్ళాడు. అదే రోజు మధ్యాహ్నం గుడికి చేరుకున్నాడా లేదో అని ఫోన్ చేయగా ఫోన్ అందుబాటు లేదు స్విచ్ ఆఫ్ రావడంతో స్నేహి తుల్ని బంధువుల్ని అడిగిన తమను కలవలేదని ఏ వివరాలు తెలియవని తెలియజేశారు. ఆ రోజు నుండి వెతికినప్పటికీ ఎక్కడ ఆచూకీ కనపడక ఆది వారం అనంద పురం పోలీస్ స్టేషన్లో తల్లి బోద సింగి వెంకట లక్ష్మి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీఐ సిహెచ్ వాసు నాయుడు కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు నిమిత్తం ఏ ఎస్ ఐ బాలం నాయుడు కి అప్పగించారు.

## సైబర్ మోసాలపై అప్రమత్తతే రక్షణ-జీకేవీధి సీఐ సుధాకర్

### -ఈజీ మనీ మాయలో పడవద్దు
### యువతకు కీలక సూచనలు
### - వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా

**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 1 మనం ప్రతినిధి :** సైబర్ నేరాలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో, ముఖ్యంగా యువతీ యువకుల్లో సైబర్ మోసాలపై అవగాహన పెంపొందించుకోవడం అత్యవసరమని జీకేవీధి సీఐ సుధాకర్ అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా, ఈజీ మనీ పేరిట జరుగుతున్న మోసాలకు దూరంగా ఉండాలని యువతకు సూచించారు. ఆదివారం జీకేవీధి కూడలి వద్ద అవగాహన కార్యక్రమంలో సీఐ సుధాకర్ మాట్లాడుతూ, అవగాహన లోపం కారణంగానే ఎక్కువ మంది సైబర్ మోసాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలియని లింకులు క్లిక్ చేయడం, అనుమానాస్పద కాల్స్‌కు స్పందించడం, ఆకర్షణీయమైన ఆఫర్లకు మోసపోవడం వల్ల ఆర్థిక నష్టాలు ఎదురవుతున్నాయని తెలిపారు.ప్రత్యేకంగా ఆన్లైన్ లావాదేవీల సమయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. బ్యాంకు వివరాలు, ఓటీపీలు, ఆధార్, పాన్ నంబర్లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియజేయకూడదని స్పష్టం చేశారు. ఆన్లైన్ యాప్‌లలో అవసరం లేని వ్యక్తిగత సమాచారాన్ని నమోదు చేయకుండా జాగ్రత్త పడాలని దిశానిర్దేశం చేశారు.ఈజీ మనీ, తక్కువ సమయంలో అధిక లాభాలు, విదేశీ ఉద్యోగాలు వంటి ఆకర్షణీయమైన ప్రకటనల వెనుక అనేక మోసాలు దాగి ఉంటాయని హెచ్చరించారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చట్టబద్ధమైన మార్గాల్లోనే ఉపాధి అవకాశాలను అన్వేషించాలని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా స్వచ్ఛమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.సైబర్ మోసాలకు గురైన వారు భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌లను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజల సహకారంతోనే సైబర్ నేరాలను నియంత్రించగలమని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటేనే సురక్షిత సమాజం సాధ్యమవుతుందని సీఐ సుధాకర్ తెలిపారు.వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు వహించాలని అధిక వేగంతో వాహనాలు నడపరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానులపై చర్యలు తీసుకుంటామని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు సరైన వాహన పత్రాలు లైసెన్స్ కలిగి ఉండాలని లేకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



## బిసివై పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్‌గా కొర్ని నాగేంద్ర




**పాయకరావుపేట,ఫిబ్రవరి 1 మనం :** భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్‌గా మండల ంలోని గోపాలపట్నం పంచా యతీ, పెద్దిరాజుపాలెం గ్రామా నికి చెందిన కొర్ని నాగేంద్ర (నాని యాదవ్) ను నియమించారు. పార్టీ పట్ల నాని యాదవ్ కు ఉన్న అంకిత భావాన్ని గుర్తించి పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ఈ పదవిని కేటాయి ంచారు. ఈ నియామకం పట్ల నాగేంద్ర హర్షం వ్యక్తం చేశారు. పాయ కరావుపేట నియోజక వర్గంలో పార్టీని యువతకు చేరు వ చేసి, వారి సమస్యలపై పోరా డతానని నాని యాదవ్ తెలి పారు.

## ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన

**ఆనందపురం. మనం న్యూస్ (ఫిబ్రవరి1) :** మండలంలోని మింది వానిపాలెం వద్దగల విశ్వనాథ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆదివారం ముచ్చెర్ల గ్రామంలో పొడి మరియు తడి వ్యర్థాలను పారవేసే పద్ధతులపై అవగాహన కల్పించారు. స్వచ్ఛంద సేవకులు ప్రమాదకరమైన, బయోడిగ్రేడబుల్ మరియు వ్యర్థాల రీసైక్లింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను పాటించవచ్చని అన్నారు. ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా దీనిని నిర్వహించారు. గ్రామ పరిసరాలను ఎన్ఎస్ఎస్ గ్రూప్ శుభ్రం చేసింది.అనంతరం కలరా, మలేరియా, డెంగ్యూ వంటి నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల నుండి దూరంగా ఉండటానికి వ్యర్థాల నిర్వహణ (పొడి మరియు తడి చెత్త) గురించి గ్రామస్తులకు వివరించారు. అవగాహనను కల్పించడం ద్వారా పరిశుభ్రతను కాపాడుకోవడం గురించి ప్రజలకు వివరించారు. ఎన్ఎస్ఎస్ పీవో ఎ. సౌధామిని, పి.దుర్గ కార్యక్రమాలకు సారథ్యం వహించారు.



## విద్యుత్ షాక్‌తో కార్మికుడు మృతి



**రోలుగుంట మనం న్యూస్ ఫిబ్రవరి 1 :** మండలంలో కొమరోలు గ్రామంలో విద్యుత్ షాక్ తో పశ్చిమ బెంగాలకు చెందిన షాప్ కూల్ 28 కార్మికుడి మృతి చెందాడు ఈయనకు భార్య ఇద్దరు పిల్లలు దీనిపై ఎస్సై రామకృష్ణ రావు అందించిన వివరాలు ప్రకారం రోలుగుంట నుంచి కొమరోలు వర్క్ విద్యుత్ లైన్లు రాఘవ కన్స్ట్రక్షన్స్ సంస్థ విద్యుత్తు లైన్లో పనులు చేస్తుండగ ప్రమాదం జరిగింది గత 8 నెలల నుంచి రోలుగుంట మాకవరపాలెం మండలాల్లో ఏజీయల్ లైన్లు మరమ్మతులు పనులు చేపడుతున్నారు అయ్యో సంస్థల్లో పశ్చిమబెంగాల్లోకి చెందిన 20 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు ఏజీయల్ లైన్ పనులు విధుల్లో పశ్చిమబెంగాల్ చెందిన షాప్ కుల్ విద్యుత్ స్తంభం పనులు చేయడానికి స్తంభం ఎక్కి పనులు చేస్తుండగా విద్యుత్ సాకు తగిలి మృతి చెందాడు

# వేమన పద్యాల ఆధ్యాత్మిక జ్ఞానంపై ప్రచారం..

జి.మాడుగుల మనం ప్రతినిధి: మాఘ పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని వేమన పద్యాల్లో నిగూఢంగా దాగి ఉన్న ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక బొద్దాం కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అల్లూరి సీతారామరాజు జిల్లా, గంగరాజు మాడుగుల మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా గురువర్యులు రచించిన వేమన పద్యాల వివరణతో కూడిన “నిగూఢ తత్వార్థ బోధిని” గ్రంథం తో పాటు త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ గ్రంథాల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు మాట్లాడుతూ, వేమన పద్యాలకు వేయి విధాల అర్థాలు కనిపించినప్పటికీ, లోతుగా పరిశీలిస్తే అవన్నీ ఆత్మజ్ఞానానికే దారి తీస్తాయని తెలిపారు. సృష్టిలోని సమస్త మానవాళికి వర్తించేలా వేమన తన పద్యాలలో దైవజ్ఞానాన్ని నింపారని, అప్పటి పరిస్థితులకు అనుగుణంగా రెడ్డి కులంలో జన్మించినవారికి తన పద్యాల ప్రచార బాధ్యతను అప్పగించారని పేర్కొన్నారు. అయితే కాలక్రమంలో వేమన గారి మహత్తు, ఆయన పద్యాల ఆధ్యాత్మిక విలువ ప్రజల్లో పూర్తిగా వ్యాప్తి చెందలేకపోయిందని, వేమన సాక్షాత్తు దైవాంశు డనే విషయాన్ని గుర్తించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై వేమన జ్ఞానాన్ని సమాజంలోని ప్రతి ఒక్కరికి చేరవేయాలన్న సదుద్దేశంతో, పరమ భక్తి భావంతో ఈ ప్రచార కార్యక్రమం చేపట్టామని వివరించారు. వేమన పద్యాల ఆధ్యాత్మిక సందేశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ఇందూ జ్ఞాన వేదిక-ప్రబోధ సేవాసమితి బొద్దాం కమిటీ అధ్యక్షుడు రామినాయుడు, సురేష్, పారం నాయుడు, సూరపనాయుడు, మజ్జిరాజు, శ్యామ్, గోపాలకృష్ణ, అప్పన్న, రమణమ్మ, కొండమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఉత్కంఠ భరితంగా కబడ్డీ పోటీలు



**దేవరాపల్లి మనం ప్రతినిధి :** మండల కేంద్రంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో పురుషులు కబడ్డీ పోటీలు ఉత్కంఠంగా ఆదివారం జరిగాయి శ్రీ ఉమామహేశ్వరి తీర్థ కళ్యాణ మహోత్సవం సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి 24 జట్లు ఈ కబడ్డీ పోటీలో పాల్గొన్నాయి సాయంత్రం ఐదు గంటలకు మొదలుకొని రాత్రి వరకు కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగింది పోటీల్లో గెలుపొందిన విజేతలకు సోమవారం ఆఖరి రోజు తీర్థం కావడంతో మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి చేతులమీదుగా నేడు బహుమతులు అందజేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

# పర్యావరణానికి ముప్పుగా మారిన రాయి క్వారీ తవ్వకాలు

## -ఆసరాడ గ్రామంలో ముక్తకంఠంతో వ్యతిరేక తీర్మానం


**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 1 మనం ప్రతినిధి :** మండలంలో ఆసరాడ గ్రామంలో రాయి క్వారీ తవ్వకాలపై ఆదివారం గ్రామస్తుల అభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న గ్రామస్తులు పర్యావరణానికి, ప్రజలకు, జీవకోటికి నష్టం కలిగించే రాయి క్వారీ తవ్వకాలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని ముక్తకంఠంతో ప్రకటించారు.గ్రామంలో నిర్వహించిన ఈ సమావేశానికి ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్, వార్డు సభ్యులు తగ్గి కాసులమ్మ, పెసా గ్రామ కమిటీ సభ్యులు కె. సింహాచలం, టి. సోమరాజు, మండల పీఏసీఏఎస్ చైర్మన్ మొట్టడం నూకరాజు, వైసీపీ నేత బొబ్బిలి లక్ష్మణ్ (మాజీ మండల అధ్యక్షులు), బి. వెంకటరావు, వైసీపీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కె. నారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు సాగిన కాంతమ్మ, కూటమి నాయకులు రంగారావు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా రోడ్డు కాంట్రాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జీకేవీధి మండలంలోని మారుమూల గ్రామాలకు రోడ్లు వేయడానికి అవసరమైన మెటల్ రాయి కోసం కోట్నాపల్లి--ఆసరాడ గ్రామాల మధ్య ఉన్న సుమారు మూడు ఎకరాల భూమిలో రాయి క్వారీ తవ్వకాలు చేపట్టాలని భావిస్తున్నట్లు తెలిపారు. పాడేరు కు చెందిన ఒంటెబు సులోచన రాణి పేరు మీద అనుమతులు తీసుకుని రోడ్ల నిర్మాణానికి తవ్వకాలు జరుపుతామని పేర్కొన్నారు.దీనిపై గ్రామస్తులు తీవ్రంగా స్పందించారు. రాయి క్వారీ తవ్వకాల వల్ల గుట్టలు మాయం అవుతున్నాయని, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, భవిష్యత్తులో గ్రామం అనేక సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ వల్ల పశువులకు మేత కరువు ఏర్పడుతుందని, రైతులు పంట సాగు కోల్పోయే పరిస్థితి వస్తుందని తెలిపారు.ఇకపై గ్రామ పరిధిలో మైనింగ్ అనుమతుల కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ గ్రామస్తులను సంప్రదించవద్దని స్పష్టం చేశారు. రాయి క్వారీ తవ్వకాలకు వ్యతిరేకంగా గ్రామసభలో తీర్మానం చేసి, పెసా గ్రామ కమిటీ సభ్యుల ద్వారా సర్పంచ్‌కు అందజేసినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు ఎవరూ మైనింగ్ తవ్వకాలకు సహకరించవద్దని గ్రామస్తులు గట్టిగా హెచ్చరించారు. గ్రామంలో మైనింగ్ ఏర్పాటు చేస్తే పర్యావరణంతో పాటు ప్రజల జీవన విధానం ప్రమాదంలో పడుతుందని పలువురు నాయకులు హెచ్చరించారు.




# మారేడుమిల్లి సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో 22 ఉచిత కుట్టు మిషన్లు పంపిణి

## మహిళల ఆర్థిక అభివృద్దే ప్రధాన లక్ష్యం-కమండెంట్ ధర్మ ప్రకాష్

**మారేడుమిల్లి-మనం న్యూస్:** మారేడుమిల్లి మండలంలో సివిక్ యాక్షన్ కార్యక్రమంలో భాగంగా సీ--42 బెటాలియన్ సీ.ఆర్పీ ఎఫ్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ఆదివారం విజయవంతంగా ముగిసింది .డిసెంబర్ 22 ప్రారంభమైన ఈ శిక్షణ కార్యక్రమం ఆదివారం తో ముగియగా శిక్షణ పూర్తి చేసిన గిరిజన మహిళలకు సీ.ఆర్పీ ఎఫ్ కమాండెంట్ ధర్మ ప్రకాష్ చేతుల మీదుగా స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు 22 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ ధర్మ ప్రకాష్ మాట్లాడుతూ,మహిళలను స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడమే కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో మహిళల ఆర్థికాభివృద్ధికి ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహద పడతాయని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో కుట్టు మిషన్లు శిక్షణ పొందిన మహిళలు మాట్లాడుతూ గృహినులుగా పరిమితమైన తమకు ఇలాంటి గొప్ప అవకాశం కల్పించి నందుకు సీ.ఆర్పీ. ఎఫ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.తమ కాళ్లపై తామే నిలబడేలా ప్రోత్స హించిన ఈ శిక్షణ తమ జీవితాల్లో మార్పు తీసుకు వస్తుందని అనందన్ని వ్యక్తం చేసారు.. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మహిళా బేటా లియన్ సెకండ్ ఇన్ కమాండెంట్ దీప,రవీం ద్రబాబు, సీ.ఆర్పీ.ఎఫ్ సిబ్బంది, గిరిజన మహిళలు పాల్గొన్నారు.




# వైకాపా పార్టీ బూతుల పార్టీ

## వైకాపా నాయకులపై మండిపడ్డ చైర్మన్ : గోవిందరాజులు

టెక్కలి జనవరి 01 : మనం న్యూస్ : వైకాపా పార్టీ భూతుల పార్టీ అని వైకాపా నాయకులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. ఆదివారం ఆయన కోటబొమ్మాళిలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందగర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా హయాంలో తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదాలు తయారీకి వాడిన కల్తీ నెయ్యి వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు చేరి ప్రజల్లో చర్చ జరుగుతోందని ఈ విషయాన్ని దృష్టి మరల్చేందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అంబటి రాంబాబు దిగజారుడు వ్యాఖ్యలు చేశారని అన్నారు. కనీస ఇంగిత జ్ఞానం లేకుండా అసహ్య, అసభ్య పదజాలంతో చేసిన అంబటి వ్యాఖ్యలు తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని కించపరచడమేనన్నారు. తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారని, జంతువుల కొవ్వు, వెజిటబుల్స్ ఆయిల్స్ కలిసాయని ఎన్ డి డి బి ల్యాబ్ 2024 జూలై 12 , 16 తేదీల్లో తిరుమల తిరుపతి దేవస్థానానికి ఇచ్చిన నివేదికలో స్పష్టంగా పేర్కొందని అదే విషయాన్ని సిట్ అనుబంధ చార్జ్ షీట్లో ప్రస్తావించిందన్నారు. అయినా ఇవేవీ కావున్నట్లు వైసిపి నాయకులు, శ్రేణులు క్లీన్ చిట్టి ఇచ్చినట్లు సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని గోవిందరాజులు మండిపడ్డారు.



# గోదావరి ఎక్స్ ప్రెస్‌కు నేటికీ 52 ఏళ్లు పూర్తి

**విశాఖపట్నం. మనం న్యూస్ :** భారత దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో నడుస్తున్న గోదావరి రైలు ప్రయాణం మొదలు పెట్టి 52యేళ్లు పూర్తి చేసుకుంది.ప్రస్తుతం గోదావరి ఎక్స్ ప్రెస్ 12727...12728 ట్రైన్ నంబర్ల తో విశాఖపట్నం.సికింద్రాబాద్ మధ్య నడుస్తుంది. 1974 ఫిబ్రవరి 1వ తేదీన మొదటి సారిగా ప్రారంభించిన గోదావరి ఎక్స్ ప్రెస్ వాల్తేర్ సికింద్రబాద్ మధ్య ట్రైన్ నంబర్ 7007 గా, సికింద్రాబాద్ వాల్తేర్ మధ్య ట్రైన్ నంబర్ 7008గా ప్రవేశ పెట్టడం జరిగింది.ఈ ట్రైను18 స్టేషన్లో ఆగుతుంది..ప్రయాణ దూరం.710 కిలోమీటర్లు .(440 మైల్స్) సగటు ప్రయాణ సమయం 12 గంటల 25 నిముషాలు. 17 భోగీలతో ప్రయాణించే ఈ గోదావరి రైలు గంటకు 57 కిలో మీటర్లు(35 మైల్‌ఫర్ అవర్)తో ప్రయాణిస్తుంది. ఈ 52 ఏళ్లలో ఎందరో ప్రయా ణికులకు ఎన్నో రకాల సేవలు అందించిన ఘనత సాధించిన గోదావరి ఎక్స్ ప్రెస్.






# ఆపదలో ఉన్న మహిళకు అండగా నిలిచిన విశాఖపట్నం సిటీ పోలీస్

## మోసగాడి ఆట కట్టించిన పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి



**విశాఖపట్నం ఫిబ్రవరి 1 మనం న్యూస్..మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి :** నగరంలో ఒక నిస్సహాయురాలైన మహిళను మోసం చేయాలని చూసిన నేరస్థుడిని విశాఖపట్నం సిటీ పోలీసులు అత్యంత వేగంగా స్పందించి, ఆ మహిళ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఆమె ఆస్తిని, ప్రాణాలను కాపాడి నగర పోలీసు శాఖ తన చిత్తశుద్ధిని చాటుకుంది. ?నగరానికి చెందిన ఒక మహిళ తన భర్త అనారోగ్యంతో మంచం పట్టడం, కుమార్తె కూడా ఇబ్బందుల్లో ఉండటంతో తీవ్ర మానసిక ఆందోళనలో ఉంది. ఆమెకు ఒక విలువైన ఆస్తి ఉండటంతో, ఎవరో ఒకరు తన పరిస్థితిని ఆసరాగా చేసుకుని మోసం చేస్తారని ఆమె భయపడింది. ? అదే విషయం అదును చూసుకొని అజ్జాడ బాలకృష్ణ అనే వ్యక్తి తాను చాలా మంచివాడినని నమ్మబలుకుతూ ఆమె దరికి చేరాడు. తాను ఒక సెక్యూరిటీ గార్డునని చెప్పుకుంటూ, ఆమెకు సాయం చేస్తానని నమ్మించి ఆమె ఇంట్లోకి ప్రవేశించాడు. అయితే అతని ప్రవర్తనపై అనుమానం వచ్చిన మహిళ వెంటనే అప్రమత్తమై విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్‌ని ఫోన్ ద్వారా ఆశ్రయించింది.నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, బాధితురాలి గోడును విని, తక్షణమే విచారణకు ఆదేశించారు. పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. అజ్జాడ బాలకృష్ణ సామాన్యుడు కాదని, అతనికి నేర చరిత్ర ఉందని తేలింది. ?2010లో ఇద్దరు చిన్నారులను హత్య చేసిన కేసులో ఇతను దోషిగా తేలి, పదేళ్ల జైలు శిక్ష అనుభవించినట్లు, ?జైలు నుంచి విడుదలైన తర్వాత తన చిరునామా మార్చి, ఇలాంటి నిస్సహాయులను లక్ష్యంగా చేసుకుని నేరాలకు పాల్పడాలని ప్రయత్నిస్తున్నట్లు గుర్తించారు. సీపీ ఆదేశాలతో మహారాణి పేట పోలీసులు బాలకృష్ణను బైండొవర్ చేసి , మరొ మారు ఇటువంటి మోసాలకు ప్రయత్నించకుండా మందలించి తగు కౌన్సిలింగ్ ఇచ్చారు.పోలీసు కమిషనర్ తక్షణం స్పందించి తన కుటుంబాన్ని ఈ పెను ప్రమాదం నుండి కాపాడినందుకు ఆ మహిళ కన్నీటి పర్యంతమై కమిషనర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నం సిటీ పోలీసులు అపరిచితులను నమ్మే ముందు వారి వివరాలను పూర్తిగా సరిచూసుకోండి.?అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించండి.మీ ఆస్తిపాస్తుల విషయంలో అప్రమత్తంగా ఉండండనీ సూచించారు.ఈ సందర్భముగా నగర ప్రజలకు యెటువంటి సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని సిపి మరోమారు తెలిపారు.

# అరకు అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**200 ఎకరాల్లో 'అరకు ఆర్ట్ విలేజ్' ఏర్పాటు**

**త్వరలో ఉత్తరాంధ్రలో 'డోలి' రహిత గ్రామాలు**

**?500 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో రోడ్ల కనెక్టివిటీ**

**ప్రపంచ ఆదివాసి దినోత్సవం నాటికి ఆర్ట్ విలేజ్**

**మంత్రి గుమ్మడి సంధ్యా రాణీ**




**అరకు, మనం న్యూస్:** గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పర్యాటక రంగ విస్తరణే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి మరియు స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. అరకు ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం అరకు పైనరీలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.అరకు సంస్కృతిని, కళలను ప్రపంచవ్యాప్తం చేసేందుకు అరకు మండలం చొంపి గ్రామంలో 200 ఎకరాల్లో 'అరకు ఆర్ట్ విలేజ్' ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్లు, ప్రముఖ ఆర్కిటెక్ట్‌ల సలహాలతో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టును, ఈ ఏడాది ఆగస్టు 9న 'ప్రపంచ ఆదివాసి దినోత్సవం' సందర్భంగా ప్రారం భించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కవులు, కళాకారులకు ఒక గొప్ప వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఉత్తరాంధ్రలోని ఏడు ఏజెన్సీ నియోజకవర్గాల్లో ప్రజల రవాణా ఇబ్బందులను తొలగించి, ‍లి'డోలి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 500 కోట్ల రూపాయలతో గ్రామాలకు రోడ్ల అనుసంధాన కార్యక్రమం చేపడుతున్నామని, ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. అరకు కాఫీకి సాటిగా స్థానిక చిరుధాన్యాలతో తయారు చేసిన 'అరకు కౌన్' మరియు లి'అరకు తాలి'లిలిలను పర్యాటకులకు పరిచయం చేస్తామన్నారు. పర్యాటక రంగం ద్వారా యువతకు ఉపాధి కల్పించేందుకు క్యారవాన్ టూరిజం, హోమ్ స్టే టూరిజం, అడ్వెంచర్ పార్కులు మరియు రిసార్టులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు జరిగిన అరకు ఉత్సవాలు అత్యంత విజయవంతమయ్యాయని తెలిపారు. ఎనిమిది రాష్ట్రాల గిరిజన కళాకారుల ప్రదర్శనలు, అరకు కార్నివాల్, మ్యూజికల్ నైట్స్, హెలీ టూరిజం మరియు గాలికొండ ట్రెక్కింగ్ వంటి కార్యక్రమాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కింగ్ జార్జ్ ఆసుపత్రిలో త్వరలో మరో సి.ఎస్.ఆర్ బ్లాక్

**అసెంబ్లీ సమావేశాల చర్చల్లో కె. జి.ఎచ్ కి నర్సింగ్ సిబ్బంది అవసరమని మాట్లాడా.**

**ఉత్తరాంధ్రకు పెద్ద దిక్కు కింగ్ జార్జ్ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తాము**

**రానున్న కాలంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాము**

**అతి తక్కువ కాలంలో కేజీహెచ్ లో అన్ని వార్డులను అభివృద్ధి**

**ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర రీజినల్ చీఫ్ బ్యూరో**

కేజీహెచ్‌లో పెయిన్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌తో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్య శాఖ మంత్రి రాష్ట్రం లో అన్ని ఆసుపత్రిలను అభివృద్ధి చేస్తున్నారని, అందులో భాగంగా కింగ్ జార్జ్ ఆస్పత్రి పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం నిరంతరం ఆరోగ్యం పై అధిక వ్యయాన్ని వెచ్చిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు .అదేవిధంగా అసెంబ్లీలో కేజీహెచ్ కు నర్సింగ్ సిబ్బంది అవసరమని తెలియజేమణనీ తెలిపారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంధ్య, సూపరిండెంట్ వాణి , డిప్యూటీ సూపర్డెంట్ వాస ✓విలత,పెద్దలు నవీన్ , స్థానిక నేతలు కొండమ్మ , యజ్ఞశ్రీ, మహి, పవన్, వినయ్, ఆనంద్ పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ దేశ ఆర్థిక ప్రగతికి దేశాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుంది, బేష్‌గా ఉంది రాష్ట్ర పియుసి చైర్మన్,ఎమ్మెల్యే కూన రవికుమార్




**మనం న్యూస్ శ్రీకాకుళం :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ దేశభవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన సమగ్ర బడ్జెట్‌గా ఎమ్మెల్యే కూనరవికుమార్ పేర్కొన్నారు. దేశాభివృద్ధికి కీలకమైన మౌళిక సదుపాయాలు, విద్య, వైద్య, ఆరోగ్యం, వ్యవసాయం, రక్షణ రంగాలకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేయడం అభినందనీయమని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్‌ను నిలబెట్టే దిశగా ఈ బడ్జెట్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ముఖ్యంగా ఉత్పత్తి రంగాన్ని ప్రోత్సహించడంలో, రంగాన్ని బలోపేతం చేయడంలో కేంద్ర బడ్జెట్ స్పష్టమైన దృష్టిని చూపిందని పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రుణ సౌలభ్యం, ఉపాధి అవకాశాల పెంపు ద్వారా యువతకు భవిష్యత్ భరోసా కల్పించేలా బడ్జెట్ ఉందన్నారు.వ్యవసాయ రంగానికి సంబంధించి రైతుల ఆదాయం పెంచే లక్ష్యంతో తీసుకున్న చర్యలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కేటా యింపులు రైతులకు మేలు చేస్తాయని చెప్పారు. అలాగే వైద్య, ఆరోగ్య రంగాల్లో మౌలిక వసతుల విస్తరణ, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేలా బడ్జెట్ రూ౦˘కల్పన చేయడం ప్రశంస నీయమన్నారు.హెరిటేజ్ టూరిజం విస్తరణకు బడ్జెట్‌లో ఇచ్చిన ప్రాధాన్యం దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసే అవకాశంగా మారుతుందని అన్నారు. చారిత్రక కట్టడాలు, దేవా లయాలు, వారసత్వ ప్రాంతాల అభివృద్ధి ద్వారా పర్యాటకం పెరిగి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి లిరూ.64,362 కోట్ల నిధుల కేటాయింపులి రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహద పడుతుందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఇది మైలురాయిగా నిలుస్తుందన్నారు. దేశం, రాష్ట్రం రెండింటి సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ˘పెట్టిన ఈ బడ్జెట్‌కు ఎమ్మెల్యే కూన రవికుమార్ హర్షం వ్యక్తం చేస్తూ, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# వెల్లంకిలో మాఘశుద్ధ పౌర్ణమి వేడుకలు



**ఆనందపురం. మనం న్యూస్ ( ఫిబ్రవరి 1) :** ఆనందపురం మండలం వెల్లంకి గ్రామంలో సుబ్బలక్ష్మి పేరంటాలు 41వ వార్షికోత్సవశీ ఘనంగా జరిగింది. సాయంత్రం వరకు. మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా వెల్లంకి గ్రామంలో శుభలక్మి నగర్ లో శ్రీ పట్నాయకుని శుభ లక్ష్మీ పేరంటాల మందిరం వద్ద పూజా కార్యక్రమంలు శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు పి.జానికేశ్వర రావు,చైర్మన్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ ట్రెజర్ పి.బాల గోవింద రావు ట్రస్టు అడ్వైజర్స్ పి.జగన్నాథరావు పి.ఉమ మహేశ్వరావు పి.శ్రీనివాసరావు పి.శుభ వరుణ్ కుమార్ పి.నవీన్ కుమార్ మరియు శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవ ట్రస్ట్ సభ్యులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 600 మందికి అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి బంధువులందరూ హాజరై మొక్కు బడులు తీర్చుకున్నారు.

# సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు

**విశాఖ పట్నం మనం ఉత్తరాంధ్ర రీజినల్ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1,:** ఉత్తరాంధ్ర ప్రజల ఆధ్యాత్మిక ఆధారంగా, భక్తుల కోర్కెలను తీర్చే దివ్యక్షేత్రంగా విరా జిల్లుతున్న సింహాచల శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో రాష్ట్రసమాచార కమిషనర్ పి.ఎస్.నాయుడు ఆదివారం ఉదయం సకుటుంబ సమేతంగా దర్శనం చేసి స్వామివారి అనుగ్రహాన్ని పొందారు.ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత ఆదేశాల మేరకు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ పర్యవేక్షణలో ఆలయ అధికారులు కమిషనర్ దంపతులకు ఘన స్వాగతం పలికారు. ధ్వజస్తంభం వద్ద ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమ లేశ్వరరావు, పర్యవేక్షణాధికారి బి. సత్య శ్రీనివాస్ పి.ఆర్.ఓ నాయుడు, అర్చక స్వాములు నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ వేదమంత్రోచ్చారణలతో పూర్ణకుంభ స్వాగతం అందించారు .ఆలయ ఆచార సంప్రదాయాల ప్రకారం కమిషనర్ దంపతులు ముందుగా కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసి భక్తిశ్రద్ధలతో గర్భగుడికి ప్రవేశించారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని, స్వామివారి దివ్య మంగళ విగ్రహాన్ని దర్శించి ఆధ్యాత్మిక పరవశాన్ని అనుభవించారు. దర్శనానంతరం వేద పండితులు కమిషనర్ దంపతులకు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు స్వామివారి శేష వస్త్రంతో కమిషనర్‌ను ఘనంగా సత్కరించి, స్వామివారి జ్ఞాపికగా స్వామివారి పోటో ప్రసాదాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ పర్య వేక్షణాధికారి పూసపాటి సునీల్, ప్రోటోకాల్ సీనియర్ సహాయకులు, సూర్యనారాయణ పాల్గొన్నారు. కమిషనర్ పర్యటన సందర్భంగా గోపాలపట్నం లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసు విభాగాల వారు భద్రతా ఏర్పాట్లను సమర్థంగా పర్యవేక్షించారు.

## కేంద్ర బడ్జెట్--2026 ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ దిశకు బలమైన పునాది

(1వపేజి తరువాయి)

**ఎడ్యుకేషన్‌లో కొత్తదశ** రూ.10 వేల కోట్లతో బయోఫార్మా శక్తి పథకం ప్రారం భించడం ద్వారా భారత్‌ను గ్లోబల్ బయాలజిక్స్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా అడుగు పడిందని పల్లా తెలిపారు. విశాఖపట్నం కేంద్రంగా ఉన్న ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగానికి ఇది కొత్త ఊపునిస్తుందన్నారు. ప్రాంతీయ మెడికల్ విలువ పర్యాటక హబ్‌లు, మిత్ర వైద్య సిబ్బంది (అలైడ్ హెల్త్ ప్రొఫెషనల్స్) శిక్షణ ద్వారా ఏపీ హెల్త్‌కేర్ వర్క్‌ఫోర్స్‌కు ప్రపంచస్థాయి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.

**పర్యాటకం, సేవారంగం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలం**
అరకు లోయను పర్యావరణ అనుకూల పర్వత మార్గాలుగా, పులికాట్ సరస్సును బర్డ్ వాచింగ్ ట్రెయిల్స్‌తో అభివృద్ధి చేయడంపై బడ్జెట్‌లో ప్రత్యేక దృష్టి పెట్టడం స్థానిక ఉపాధి అవకాశాలను పెంచుతుందని పల్లా పేర్కొన్నారు. జాతీయ డెస్టినేషన్ డిజిటల్ నాలెడ్జ్ గ్రిడ్ ద్వారా పర్యాటక కంటెంట్ సృష్టి, డిజిటల్ టూరిజం ఉద్యోగాలు పెరుగుతాయన్నారు.మత్స్యకార రంగంలో 500 రిజర్వాయర్లు, అమృత్ సరోవర్ల అభివృద్ధి, తీరప్రాంత మత్స్యకార విలువ శృంఖల బలోపేతం చేయడం ద్వారా దేశంలోనే అతిపెద్ద సముద్ర ఆహార ఎగుమతిదారైన ఆంధ్రప్రదేశ్‌కు మరింత మేలు జరుగుతుందన్నారు. కొబ్బరి, జీడిపప్పు, కోకో వంటి అధిక విలువ పంటలపై ప్రత్యేక కార్యక్రమాలు తీరప్రాంత రైతుల ఆదాయాన్ని పెంచుతాయని తెలిపారు.

**యువశక్తి, నారీశక్తి, ఎంఎస్‌ఎంఈలకు ప్రోత్సాహం :** రూ.10 వేల కోట్ల ఎంఎస్‌ఎంఈ గ్రోత్ ఫండ్ ద్వారా చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అండగా నిలవడం ఉపాధి కల్పనకు కీలకమని అన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ, ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల విస్తరణ, ఏవీజీసీ, గేమింగ్, డిజిటల్ కంటెంట్ రంగాల్లో అవకాశాలు భవిష్యత్ టెక్నాలజీలకు యువతను సిద్ధం చేస్తాయన్నారు. నారీశక్తి సాధికారత, దివ్యాంగులకు అనేక కార్యక్రమాలు సామాజిక సమానత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు.

**మౌలిక వసతులు, నగరాభివృద్ధి, రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం :** టియర్-2, టియర్-3 నగరాల్లో సిటీ ఎకనామిక్ రీజియన్ల అభివృద్ధికి ప్రతి నగరానికి ఐదేళ్లలో రూ.5,000 కోట్ల చొప్పున కేటాయింపులు విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం వంటి నగరాలను ఆర్థిక వృద్ధి కేంద్రాలుగా మార్చుతాయని తెలిపారు. రాష్ట్రాలకు రూ.25.43 లక్షల కోట్ల వనరుల బదిలీ, 16వ ఆర్థిక సంఘం ద్వారా స్థానిక సంస్థలు, విపత్తు నిర్వహణకు నిధులు జిల్లా స్థాయి పాలనను బలోపేతం చేస్తాయన్నారు.

**విక్షిత్ భారత్ దిశగా ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర :** కేంద్ర బడ్జెట్--2026 కేవలం ఖర్చుల ప్రకటన కాదు, దేశ భవిష్యత్‌కు విధానపరమైన దిశానిర్దేశం చేసే పత్రంగా నిలుస్తుందని స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీ, సెమీకండక్టర్లు, బయోఫార్మా, ఏఐ, డేటా సెంటర్లు, పర్యాటకం, వ్యవసాయం అన్నింటినీ సమన్వయంగా ముందుకు తీసుకెళ్లే ఈ బడ్జెట్‌తో ఆంధ్రప్రదేశ్ దేశ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఆంబోతు అంబటి రాంబాబు దారి మళ్లింపు రాజకీయాలు తగవు

## రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం ( జగన్)



**విశాఖ పట్నం మనం ఉత్తరాంధ్ర రీజినల్ చీఫ్ బ్యూరో :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన మాతృమూర్తి పై వైసిపి నాయకుడు ఆంబోతు అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు సరైనవి కాదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం (జగన్) ఖండించారు. తన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర సమావేశంలో మాటాడుతూ వైసిపి అంటే బూతులు పార్టీ అని మరోసారి నిరూపించుకుందని. అందుకే జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారన రాష్ట్రంలో తిరుమల లడ్డు తయారీకి వాడిన జల్ది నెయ్యి వ్యవహారం పైన సిట్ రిపోర్ట్ నేపథ్యంలో త్వరలో ఈడి ఎంక్వేరీ ప్రారంభించిన ముందే వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్ కుట్ర చేస్తుందని. కుటమి నుంచి జనసేన తెలుగుదేశం పార్టీ లను విడదీయు ప్రయత్నం ఈ డ్రైవర్స్ పాలిటెక్ని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా కాపుల్ని పావుగా వాడుకొని ఇటు తెలుగుదేశమును వాటి పవన్ కళ్యాణ్ ని తిట్టడమే పనిగా పెట్టుకుని కుతంత్రాలకు పాల్పడుతున్నారు ప్రజలు వీటిని చూస్తూ సహించరన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయ రామరాజు, సెక్రెటరీ బొట్టా ప్రకాష్,బెల్లంకొండ రాజన్ రాజు, డీవీ అప్పారావు, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ,కణితి ఈశ్వరరావు, పోతల కృష్ణ,ఆదినారాయణ పాల్గొన్నారు.

# సింహగిరిపై స్వామి వారి నిత్య కల్యాణ మహోత్సవం



**విశాఖ పట్నం మనం ఉత్తరాంధ్ర రీజినల్ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1** ఉత్తరాంధ్ర , భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న సింహాచల క్షేత్రంలో శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభ నడుమ జరిగింది. సింహగిరిపై వెలసిన స్వామివారి సన్నిధిలో జరిగిన ఈ దివ్య పరిణయ క్రతువు భక్తులకు కన్నుల పండువగా నిలిచింది.దేవస్థానంలో నిర్వహించే ఆర్జిత సేవల్లో అత్యంత విశిష్టమైనదిగా భావించే ఈ నిత్య కల్యాణాన్ని ఆలయ అర్చక స్వాములు పాంచరాత్రాగమ శాస్త్ర విధానంలో, సకల వైష్ణవ సంప్రదాయాలను అనుసరించి నిర్వహించారు. కల్యాణ మండపంలో వేద మంత్రాలు మార్మోగుతుండగా ఉభయ దేవేరులైన శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల సమేతంగా, ఉత్సవమూర్తి శ్రీ గోవిందరాజస్వామి వారిని మండపంలో దివ్యంగా అధిష్టింపజేశారు.విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో ప్రారంభమైన ఈ క్రతువులో అర్చక స్వాములు భక్తుల గోత్ర నామాలతో సంకల్పం చేసి అంకురార్పణ గావించారు. అనంతరం స్వామివారికి, అమ్మవార్లకు కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ వంటి వైదిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి.మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల నడుమ అర్చక స్వాములు స్వామి, అమ్మవార్ల శిరస్సుపై జీలకర్ర-బెల్లం (మధుపర్కం) ఉంచిన సుముహూర్తాన భక్తులు భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. మాంగళ్యధారణ ప్రక్రియ అనంతరం, లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ స్వామి వారి తలంబ్రాల వేడుకను కనుల విందుగా జరిపించారు. ముత్యాల తలంబ్రాలు సింహగిరిపై కురుస్తుంటే భక్తులు ఆనంద డోలికల్లో తేలియాడారు. చివరగా మంత్రపుష్పం సమర్పించి, సర్వజన సంక్షేమాన్ని కాంక్షిస్తూ మంగళాశాసనాలు పలికారు.ఈ పవిత్ర కల్యాణంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి అనుగ్రహ సూచకంగా శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను ఆలయ అర్చక స్వాములు అందజేశారు. అనంతరం వారికి అంతరాలయ దర్శనం కల్పించారు.?ఈ సందర్భంగా దేవస్థానంకార్యనిర్వహణాధికారిణి ఎన్ సుజాత మాట్లాడుతూ "సింహాచల శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం. ఈ సేవలో పాల్గొన్న భక్తులందరికీ స్వామివారి కృపతో సకల ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సౌభాగ్యాలు సిద్ధించాలని, వారి కుటుంబాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నాము అని తెలిపారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామికి వైభవంగా 'చక్రస్నానం'



**విశాఖ పట్నం మనం ఉత్తరాంధ్ర రీజినల్ చీఫ్ బ్యూరో**
సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థాన అనుబంధ ఆలయమైన కొండ దిగువన వెలసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం ఉదయం చక్రస్నాన మహోత్సవం అత్యంత వేడుకగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి.పి. రాజగోపాల్ పర్యవేక్షణలో, అర్చక స్వాములు ఆగమ శాస్త్రం ప్రకారం శాస్త్రోక్తంగా చక్రస్నాన ప్రక్రియ క్రతువును నిర్వహించారు. ముందుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మరియు చక్రత్తాళ్వార్‌కు (సుదర్శన చక్రం) ప్రత్యేక తిరుమంజనం (అభిషేకం) నిర్వహించారు.పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు వివిధ రకాల ఫల రసాలతో స్వామివారికి వేడుకగా అభిషేక సేవలు జరిగాయి.అనంతరం మంగళ వాయిద్యాల నడుమ, వేద మంత్రోచ్చారణల మధ్య చక్రత్తాళ్వార్‌కు పుణ్య జలాలతో చక్రస్నానము గావించారు.ఈ అద్భుత ఘట్టాన్ని తిలకించడానికి విశాఖ నగరం పరిసర ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. చక్రస్నానం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. స్వామి వారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.ఈ సందర్భంగా స్థానాచార్యులు డాక్టర్ టి.పి. రాజగోపాల్ మాట్లాడుతూ లోక కల్యాణం కోసం, భక్తులందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుతూ ఈ చక్రస్నాన మహోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ పవిత్ర చక్రస్నానాన్ని దర్శించుకోవడం వల్ల సకల పాపాలు తొలగి, పుణ్యఫలం దక్కుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చక బృందం, సిబ్బంది పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# శాస్త్రోక్తంగా శ్రీ త్రిపురాంతక స్వామి వారి త్రిశూల స్నానం



**విశాఖ పట్నం ఫిబ్రవరి 01మనం ఉత్తరాంధ్ర రీజినల్ చీఫ్.**
సింహాచల క్షేత్రంలో వెలసిన శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి అనుబంధ దేవాలయమైన శ్రీ త్రిపురాంతక స్వామి (శివాలయం) వార్షిక కల్యాణోత్సవము జరిగి నేటికి ఐదవ రోజు. గత ఐదు రోజులుగా అత్యంత వైభవంగా జరుగుతున్న ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పుణ్యతీర్థమైన గంగాధార వద్ద స్వామి వారికి త్రిశూల స్నాన మహోత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు.?ఆగమ శాస్త్రం ప్రకారం, స్వామి వారి కళ్యాణం జరిగిన ఐదు రోజుల అనంతరం నిర్వహించే ఈ త్రిశూల స్నానానికి ఎంతో విశిష్టత ఉంది. ఈ ఉత్సవ క్రతువులో భాగంగా ఉదయం ఆలయ అర్చకులు, వేద పండితులు మంగళవాయిద్యాలు వేద మంత్రోచ్చారణల నడుమ స్వామి వారి ఉత్సవ మూర్తులను, ఆయుధమైన త్రిశూలాన్ని పల్లకిలో గంగాధారకు తీసుకువచ్చారు.గంగాధార వద్ద అర్చక స్వాములు స్వామి వారికి పంచామృత స్నానాలు, ఫలోదక అభిషేకాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.లోక కళ్యాణార్థం భక్తుల పాప విముక్తి కోసం పుణ్యజలాలతో త్రిశూలానికి పవిత్ర స్నానం ఆచరింపజేశారు. ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు తరలివచ్చిన భక్తులతో గంగాధార పరిసరాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి.కళ్యాణోత్సవాల ముగింపు సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. దేవస్థానం అధికారులు ఈ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# వార్డుల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న కె.కె రాజు




విశాఖ పట్నం మనం ఉత్తరాంధ్ర రీజినల్ చీఫ్ బ్యూరో పిబ్రవరి 1 వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ భీమిలి నియోజకవర్గం 5,6,7 ,8,98 వార్డుల విస్తృత స్థాయి సమావేశం ఎండాడ పార్టీ కార్యాలయంలో విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్,భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసమావేశంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె.కె రాజు విశాఖపట్నం పాంర్లమెంట్ పరిశీలకులు కదిరి బాబు రావు ,శాసనమండలి సభ్యులు కుంబా రవిబాబు ,మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్ ,చింతలపూడి వెంకటరామయ్య ,భీమిలి నియోజకవర్గం రాష్ట్ర జిల్లా నాయకులు, కార్పొరే టర్లు, వార్డు అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు గాజువాకలో ట్రాఫిక్ ఆంక్షలు

**గాజువాక మనం న్యూస్. ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 1 :** గాజువాక ఉత్సవం (శ్రీ సీతా రామలింగేశ్వర స్వామి వారి పరసు) సందర్భంగా, ప్రజల సౌకర్యార్థం గాజువాక ప్రాంతంలో సాయంత్రం 4:00 గంటల నుండి ట్రాఫిక్ ఆంక్షలు విధించడంజరిగిందని గాజువాక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ షేక్ హుస్సేన్ తెలిపారు. విశాఖపట్నం సిటీ నుండి మల్కాపురం మీదుగా ఓల్డ్ గాజువాక వైపు వెళ్లే వాహనాలు:విశాఖపట్నం సిటీ నుండి మల్కాపురం మీదుగా ఓల్డ్ గాజువాక వైపు వెళ్లే బస్సులు, కార్లు ఇతర ఫోర్ వీలర్ వాహనాలు అన్నీ జింక్ గేట్ -మింది గ్రామం - బీహెచ్పీవీ మార్గం ద్వారా వెళ్లాలనీ. టూ వీలర్లు ఆటోలు ఓల్డ్ గాజువాక వైపు వెళ్లవచ్చు.

**విశాఖపట్నం సిటీ నుండి పెద్ద గంట్యాడ వైపు వెళ్లే వాహనాలు:** విశాఖపట్నం సిటీ నుండి పెద్ద గంట్యాడ వైపు వెళ్లే బస్సులు, కార్లు ఇతర వాహనాలు ఓల్డ్ గాజువాక వద్ద ఆల్ఫా హోటల్ దగ్గర మలుపు తీసుకుని వంటిల్లు జంక్షన్ మీదుగా వెళ్లాలి. అదేవిధంగా జగ్గు జంక్షన్- కేకేఆర్ వాటర్ ప్లాంట్ మీదుగా కూడా పెద్ద గంట్యాడ వెళ్లవచ్చు.

**ట్రాఫిక్ నిషేధం:** కొత్త గాజువాక జంక్షన్ నుండి బీసీ రోడ్డు మీదుగా నీటి ఏనుగు జంక్షన్ వరకు కొత్త గాజువాక జంక్షన్ నుండి కణితి రోడ్డు మీదుగా ఎటువంటి వాహనాలకు అనుమతి ఉండదనీ.పై సూచనలను మోటార్ సైకిళ్లు, ఆటోలు, కార్లు, బస్సులు, లారీలు ఇతర అన్ని రకాల వాహనదారులు గమనించి పోలీసులకు సహకరించవలసిందిగా కోరారు.

# విశాఖ ఉత్సవ్‌లో తప్పిపోయిన చిన్నారులు

## తల్లితండ్రులకు అప్పగించిన పోలీసులు



**విశాఖ పట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 1 :** విశాఖ ఉత్సవం లో తప్పి పోయిన చిన్నారులను పోలీసులు వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఉత్సవాల సందర్భంగా విశాఖ సెంట్రల్ పార్కు నందు ఏర్పాటు చేసిన ఫ్లవర్ షో కార్యక్రమం లో జన సమూహం ఎక్కువ రాగా సిపి డాక్టర్ సంక భద్ర బాగ్చి, క్రైమ్ డిసిపి లతా మాధురి ఉత్తర్వుల మేరకు సిసిఎస్ క్రైమ్ ఇన్స్పెక్టర్ రామారావు సి సి ఎస్ ఎస్ఐ నర్సింగ రాజు, సత్య రావు సిబ్బంది టూ టౌన్ క్రైమ్ ఎస్ఐ చిరంజీవి సిబ్బంది నేర నియంత్రణలో భాగమలో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ సిస్టం ద్వారా అనౌన్స్మెంట్ చేయగా ఇద్దరు పిల్లలు తప్పి పోయారని వారి తల్లి దండ్రులు పోలీస్ వారికి తెలియ పరచగా వారిద్దరిని వెతికి వారి తల్లిదండ్రులకి అప్పగించారు. పర్ణిక (2)మోక్షిత్(3) లను వారి తల్లి దండ్రులకు అప్పగించారు.

# మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే కుట్రను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 5న మండల కేంద్రాల్లో ధర్నాలు

**అల్లూరి జిల్లా పాడేరు మనం ప్రతినిధి ఫిబ్రవరి 1 :** పాడేరు మండలంలో ఉపాధి హామీ చట్టం ( ఎంజి.ఎన్.ఆర్. ఈ.జీ.ఏ ) పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) పార్టీ ఇంటింటా ప్రచారం, సంతకాల సేకరణ కార్యక్రమాలను ఊపందుకునేలా నిర్వహిస్తోంది. గతంలో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలని, మోడీ ప్రభుత్వం చేపట్టిన సవరణలు, రద్దు చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస ఒక ప్రకటనలో తెలిపారు.జనవరి 30న మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు పోరాడతామని ప్రతిజ్ఞ చేశాము. జనవరి 30 నుండి ఫిబ్రవరి 2 వరకు సంతకాల సేకరణ చేసి గ్రామ సచివాలయాల్లో మహజర్లు సమర్పిస్తాం.





ఫిబ్రవరి 5 వరకు విస్తృత ప్రచారం కొనసాగిస్తాము. ఫిబ్రవరి 5న మండల కేంద్రాల్లో ధర్నాలు/ నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.మోడీ ప్రభుత్వం ఇటీవల( ఎంజి.ఎన్. ఆర్.ఈ.జీ.ఏ ) చట్టాన్ని రద్దు చేసి (వి బి- జి) రామ్.జి ( వికాజిట్ భారత్. గ్యారంటీ ఫర్ రోజుగర్. మరియు. అజివిక్ మిషన్. గ్రామీణ్ ) చట్టం ద్వారా భర్తీ చేసింది. ఇది ఉపాధి హక్కును కేంద్రీకరించి. రాష్ట్రాలపై భారం మోపుతుంది.40% శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించలేక .ఉపాధి పథకం పూర్తిగా రద్దు చేయాలాని మోడీ ప్రభుత్వం కుట్ర పూరీతంగా వ్యాహరిస్తుంది. పని రోజులు.100 నుండి 125కి పెంచినట్లు చెబుతున్నా, డిమాండ్ ఆధారిత హక్కు తొలగించబడింది. కేంద్రం తనకు నచ్చిన రాష్ట్రాలకు మాత్రమే నిధులు. మంజూరు చేసే విధంగా మార్పులు చేసింది. ఇది రాష్ట్రాలను అప్పుల పాలు చేస్తుంది. ఆదివాసీలు, దళితులు, పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. పథకం నిర్వీర్యమవుతుంది, కూలీల అవసరాలకు అనుగుణంగా. పని కల్పించడం కష్టమవుతుంది.అదనంగా, విద్యుత్ చట్ట సవరణల ద్వారా .క్రాస్ సబ్సిడీ రద్దు చేసి పేదలపై భారం .మోపుతున్నారు రెగ్యులేటరీ కమిషన్ హక్కులను కేంద్రం లాగేసుకుంటోంది. ఏప్రిల్ 2026 నుండి కొత్త లేబర్ కోడ్లు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది, దీనివల్ల కార్మికులు కనీస హక్కులు, సమ్మె హక్కు, 8 గంటల పని విధానం కోల్పోతారు. యూనియన్ల ద్వారా సాధించిన హక్కులన్నీ నిర్వీర్యమవుతాయి.

**సీఎం ప్రకటించిన లక్ష రూపాయలు పీఎం. జన్మను లబ్ధిదారులకు వెంటనే చెల్లించాలి**

పీఎం. జన్మన్ లో బకాయిలు కోట్లాది రూపాయలు లబ్ధిదారులకు చెల్లించలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి పెంచిన లక్ష రూపాయలు ఏ ఒక్క లబ్ధిదారుడికి అందలేదు. ఇప్పటికే ఉన్న ఇళ్లు పాడైపోతున్నా, కొత్త ఇళ్ల నిర్మాణం కోసం ఆదివాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించడం లేదు. మొండి గోడలతో పీఎం. జన్మన్ ఇళ్లు దర్శనమిస్తున్నాయి.ఈ కార్యక్రమాలు పాడేరు మండల పార్టీ కార్యదర్శి ఎస్. చిట్టిబాబు అధ్యక్షతన జరిగాయి. జిల్లా నాయకులు వి. దాస్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# దేవరాపల్లిలో వైభవంగా ఉమా మహేశ్వరి దేవి తీర్థ మహోత్సవాలు

**మనం దేవరాపల్లి, ఫిబ్రవరి 1:** అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండల కేంద్రంలో వెలసిన శ్రీశ్రీశ్రీ ఉమా మహేశ్వరి దేవి తీర్థ మహోత్సవాలు ఆధ్యాత్మిక శోభతో పాటు సామాజిక సమరసతను చాటుతున్నాయి. జనవరి 29న ప్రారంభమైన ఈ వేడుకలు రేపటితో (సోమవారం) ముగియనున్నాయి.ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి గారి సహకారం ఈ ఉత్సవాలకు మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి తన పూర్తి మద్దతును ప్రకటించారు. ముఖ్యంగా ఈ ఉత్సవాలను కులం, మతం అనే బేధాలు లేకుండా గ్రామస్తులందరూ కలిసికట్టుగా, ఒకే కుటుంబంలా నిర్వహించుకోవడం విశేషం. ఎమ్మెల్యే సహకారంతో భక్తులకు, క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు ఘనంగా ఏర్పాట్లు చేశారు.

**ఉత్కంఠభరితంగా కబడ్డీ పోటీలు**

ఉత్సవాల్లో భాగంగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. ఈ టోర్నమెంట్‌లో జిల్లా నలుమూలల నుండి సుమారు 24 జట్లు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నాయి. ఈ పోటీలను రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ ప్రాజెక్టు చైర్మన్ పోతల పాత్రుడు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భారీ బహుమతులు- రేపే ప్రధానంవివిధ పోటీల్లో గెలుపొందిన



విజేతలకు సోమవారం నాడు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి చేతుల మీదుగా బహుమతులు అందజేయ నున్నారు.

**ఎడ్ల పరుగు పందాలు:** రేపు మధ్యాహ్నం 12 గంటలకు జరిగే ఎడ్ల పరుగు పోటీల్లో మొదటి బహుమతిగా రూ. 20,000/- నగదుతో పాటు మొత్తం 10 బహుమతులు దాతల సహకారంతో అందజేయనున్నారు.

కబడ్డీ విజేతలు: కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జట్లకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు, షీల్డులు ప్రధానం చేయనున్నారు.

**సాంస్కృతిక సందడి :** అమ్మవారి తీర్థ మహోత్సవాల సందర్భంగా నిర్వహించిన తెలుగు ప్రాచీన కళ బుర్రకథ మరియు డ్యాన్స్ బేబీ డ్యాన్స్ వంటి కార్యక్రమాలు భక్తులకు కనువిందు చేశాయి. నాలుగు రోజుల పాటు సాగే ఈ సంబరాలకు బంధుమిత్రులు భారీగా తరలిరావడంతో దేవరాపల్లి గ్రామం పండుగ కాంతితో కళకళలాడుతోంది.

# లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న దర్శకుడు గోపీచంద్

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 1 :** టాలీవుడ్ మాస్ డైరెక్టర్, కమర్షియల్ చిత్రాల సక్సెస్ ఫుల్ దర్శకుడు గోపీచంద్ మలినేని విశాఖలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.ఆదివారం ఉదయం ఆలయానికి చేరుకున్న దర్శకుడు గోపీచంద్ మలినేనికి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ఆయన అంతరాలయంలో శ్రీ సింహాద్రి అప్పన్నను దర్శించుకున్నారు.దర్శనం అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం స్వామివారీ ప్రసాదాలను అందజేశారు.

